neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

తెలుగు దిన పత్రిక

NEELAGIRI VARTHA TELUGU DAILY

తెలంగాణ ఎడిటర్ : గుంటోజి విష్ణుమూర్తి, 31సోమవారం, ఆగస్టు 2026 సంపుటి : 15 సంచిక :364 పేజీలు 12 వెల : 5/-

## ప్రభుత్వ భూములను ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేయడం ఆపాలి..

### సీఎంకు హరీశ్‌రావు లేఖ



ప్రభుత్వ భూములను ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేయడం ఆపాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు లేఖ రాశారు. హైదరాబాద్‌లోని ఆజామాబాద్‌లో రూ.500 కోట్ల విలువచేసే ప్రభుత్వ భూమిని ప్రైవేట్ వ్యక్తులకు కేవలం రూ.87 కోట్లకే కట్టబెడుతున్నారని ఆరోపించారు. రూ.87 కోట్లు చెల్లించేందుకు ప్రభుత్వ సంస్థ ఆయిల్‌ఫెడ్ సిద్ధంగా ఉన్నప్పటికీ ప్రైవేట్ వ్యక్తులకే ఇస్తున్నారని లేఖలో పేర్కొన్నారు. రేవంత్ సర్కారు రియల్ ఎస్టేట్ ఏజెన్సీగా మారిపోయిందని విమర్శించారు.

# మహేష్ కుమార్ మార్క్ ఎక్కువైయ్యిందనే టార్గెట్ చేశారా?



పనిగట్టుకు పార్టీ పరువు తీస్తుంటే రేవంత్ మౌనం ఎందుకు?-ప్రసారమవుతున్న వరుసకథనాలు?-రాష్ట్రరాజకీయా ల్లో దుమారం?

-పీసీసీ చీఫ్ అధ్యక్షుడ్ని టార్గెట్ చేసింది ఎవరు?-గ్రూపు రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ అనే విమర్శలు?

-మీడియాకథనాలతో బద్నాం చేయాలని చూస్తున్నారా?-బీరు బాటిల్లకు, గోడకు ఊడుతున్న పెచ్చులకు ఏం సంబంధం?

-వండి వార్చిన కథనాలంటూ విమర్శలు?పథకాలను గ్రామాల్లోకి తీసు కెల్లడంలోవెనుకబడ్డారా?

పీసీసీ చీఫ్ మహేష్ కమార్ గౌడ్ , ఏఐసీసీ వ్యావహారాల ఇంఛార్జ్ మీనాక్షి నటరాజ్ లు ఓ వర్గం, సీఎం రేవంత్ టీమ్ మరో వర్గంగా విడిపోయి పార్టీలో అంతర్గత పోరు జరుగుతోందనే విమర్శలున్నాయి.



**నీలగిరివార్త:**
మహేష్ కుమార్ మార్క్ ఎక్కువైయ్యిందనే టార్గెట్ చేశారా?

తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌కు వ్యతిరేకంగా మీడియా ఛానెల్లో తాజాగా ప్రసారమవుతున్న వరుస కథనాలు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతున్నాయి. అవునా? నిజమా? మా ఛానెల్ ల్లోనే, మా పార్టీ అధినేతకు వ్యతిరేకంగా ఈ వరుస కథనాలేంటి. పీసీసీ అధక్షుడ్ని టార్గెట్ చేయడం వెనుక ఎవరున్నారని తెలంగాణ కాంగ్రెస్ నేతల్లో చర్చ జరుగుతోంది. తెలుగు శాటిలైట్ మీడియా ఛానెల్స్ లో ప్రభుత్వానికి అనుకూల వార్తలు ప్రసారం చేస్తుందనే విమర్శలున్న ఓ బడా ఛానెల్ లో తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కు వ్యతిరేకంగా వరుస కథనాలు ప్రసారమవుతూనే ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి, ప్రభుత్వ వ్యతిరేక వార్తలకు ఆ పెద్ద ఛానెల్ దూరంగా ఉంటుంది. అన్నీ అనుకూల కథనాలే వస్తాయే తప్పా, కాంగ్రెస్ వ్యతిరేక, ప్రభుత్వ వ్యతిరేక, పాలనాపరమైన లోపాలు ఆరోపణల వార్తల విషయంలో ఆచీతూచీ అడుగులేస్తారనే వాదనలూ ఉన్నాయి. అయితే తాజాగా ఇవన్నీ బ్రేక్ చేస్తూ పీసీసీ అధ్యక్షుడిపై వ్యతిరేక వార్తలను నాన్ స్టాప్ గా ప్రసారం చేస్తూనే ఉన్నారు.

ఏఐసీసీ విశ్వాసం కోల్పోయిన అధ్యక్షుడు, క్యాడర్ ను కన్నెత్తి చూడని పీఠాధిపతి, అధ్వానంగా గాంధీభవన్. సారు కోసం ఇంద్రభవనం ఇలా వరుస కథనాలతో మహేష్ కుమార్ గౌడ్ ను బద్నాం చేయడం వెనుక పెద్ద కుట్ర నడుస్తుందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మహేష్ కుమార్ గౌడ్ పీసీసీ ప్రెసిడెంట్ గా అధికారం చేపట్టి 20 నెలలు దాటింది. ఈ 20 నెలల కాలంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అనేక ఎన్నికల్లో విజయం సాధించింది. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో 50శాతం పైగా సీట్లు కాంగ్రెస్ కైవసం చేసుకుంది. నిజామాబాద్ లో 5 మున్సిపాలిటీలు గెలిచింది. అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో సైతం గెలుపు జెండా ఎగరేసింది. మరి ఇంతలా వరుస ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రాబల్యం చూపిస్తుంటే, మహేష్ కమార్ గౌడ్ అధక్షుడిగా ఎక్కడ విఫలమైయ్యారు. ఎందుకు ఈ వండి వార్చిన కథనాలంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

5ఓ

**బీరు బాటిల్లకు, గోడకు ఊడుతున్న పెచ్చులకు ఏం సంబంధం?**

ప్రసారమవుతున్నట్లుగా గాంధీ భవన్ లో బీరు బాటిల్లకు, గోడకు ఊడుతున్న పెచ్చులకు అధ్యక్షుడికి ఏం సంబంధం అంటున్నారు రాజకీయ విశ్లేషకులు. మహేష్ కుమార్ గౌడ్ కు ముందు రేవంత్ రెడ్డి టీపీసీసీ అధ్యక్షుడిగా పనిచేశారు. అంతకు ముందు ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆ పదవిలో ఉన్నారు. అప్పుడూ గాంధీ భవన్ పరిస్థితి ఇలాగే ఉంది. కానీ ఇప్పుడు అన్నీ మహేష్ కుమార్ గౌడ్ ఖాతాలోనే వేయడం వెనుక పెద్ద ప్లానే ఉందనే వాదనలు వినిపిస్తు న్నాయి. ప్రభుత్వానికి అనుకూలంగా ఉంటుందనే ఆరోపణ లున్నా ఆ బడా ఛానెల్ లో ఇట్లా టార్గెట్ కథనాలు రావడం వెనుక సీఎం రేవంత్ రెడ్డి ప్రమేయం సైతం ఉందనే వార్తలు సోషల్ మీడియాలో హల్ హచ్ చేస్తున్నాయి.

**పనిగట్టుకు పార్టీ పరువు తీస్తుంటే రేవంత్ మౌనం ఎందుకు?**

సీఎం పదవి దక్కిన తరువాత టీపీసీసీ విషయం లో

02



## నేపాల్‌లో మరో జల ప్రళయం.. మరో హై అలర్ట్ జారీ

- నేపాల్‌లోని భోటే కోశి నదికి ఆకస్మిక వరద హెచ్చరిక జారీ
- నదిలో ప్రవాహం పెరిగిన శబ్దాలు రావడంతో అప్రమత్తమైన అధికారులు
- రసువా, నువాకోట్, ధాదింగ్ జిల్లాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచన
- సహాయక చర్యల్లోని సిబ్బంది అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని విజ్ఞప్తి
- హిమానీనదం విస్ఫోటనం తర్వాత మరో సంక్షోభంతో నేపాల్ ఆందోళన

## జెండాను కాలితో తన్నుతూ ఖలిస్థానీల కండకావరం.. కేంద్రమంత్రి వార్నింగ్

### న్యూయార్క్‌లో ఖలిస్థానీ మద్దతుదారుల దుశ్చర్య

### భారత జాతీయ పతాకాన్ని కాలితో తొక్కిన ఆందోళనకారులు

అమెరికాలో ఖలిస్థానీ మద్దతు దారులు మరోసారి రెచ్చిపోయారు. భారత జాతీయ పతాకాన్ని దారు ణంగా అవమానించారు. ఈ ఘటనపై కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు వారికి గట్టి హెచ్చరిక జారీ చేశారు. దేశాన్ని, జాతీయ జతి కిరణ్ రిజిజు ఎక్స్ వేదికగా స్పందించారు. ఖలిస్థానీలకు తీవ్ర స్థాయిలో హెచ్చరికలు జారీ చేశారు. "మీకు ఆర్ఎస్ఎస్‌ను, బీజేపీని, కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించే స్వేచ్ఛ ఉంది. కానీ మన దేశాన్ని అవమానించవద్దు. జాతీయ జెండాను అగౌరవపరచవద్దు. అది మీకు చాలా ప్రమాదకరం" అని ఆయన తన పోస్టులో స్పష్టం చేశారువిదేశీ గడ్డపై భారత జాతీయ పతాకానికి జరిగిన ఈ అవమానంపై సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోంది. దేశ గౌరవానికి భంగం కలిగించే ఇలాంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని కేంద్రం ఈ హెచ్చరిక ద్వారా తేల్చిచెప్పినట్టయింది.

## 'ఓలియ్ దరాజలీ దోస్తిలిక్'

### అవార్డును ప్రదానం చేసిన అధ్యక్షుడు మిర్జియోయెవ్

- ప్రధాని మోదీకి అత్యున్నత పౌర పురస్కారం ప్రదానం చేసిన ఉజ్బెకిస్థాన్
- 30కి పైగా అంతర్జాతీయ అవార్డులు అందుకున్న భారత నేతగా మోదీ రికార్డు
- తాష్కెంట్‌లో ఇరు దేశాల మధ్య ప్రతినిధుల స్థాయి చర్చలు
- ఉజ్బెకిస్థాన్‌లో ప్రత్యేక యోగా సెషన్‌ను వీక్షించిన ప్రధాని



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన ఖాతాలో మరో అరుదైన అంతర్జాతీయ గౌరవాన్ని చేర్చుకున్నారు. మధ్య ఆసియా దేశమైన ఉజ్బెకిస్థాన్ తమ దేశ అత్యున్నత పురస్కారమైన 'ఓలియ్ దరాజలీ దోస్తిలిక్' ఆర్డర్‌తో ఆయన్ను సత్కరించింది. ఆదివారం తాష్కెంట్‌లో జరిగిన కార్యక్రమంలో ఉజ్బెకిస్థాన్ అధ్యక్షుడు షావ్కత్ మిర్జియోయెవ్ ఈ పురస్కారాన్ని మోదీకి ప్రదానం చేశారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడంలో మోదీ చేసిన విశేష కృషికి గుర్తింపుగా ఈ గౌరవం దక్కింది.ఈ పురస్కారంతో, ప్రధాని మోదీ ప్రపంచవ్యాప్తంగా అత్యధిక అంతర్జాతీయ పురస్కారాలు అందుకున్న భారత నేతగా తన రికార్డును మరింత పదిలం చేసుకున్నారు. ఇప్పటివరకు ఆయన 30కి పైగా ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ పురస్కారాలు, గౌరవ డాక్టరేట్లు అందుకున్నారు. గత జులైలోనే ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో ఆ దేశ అత్యున్నత పురస్కారం 'బింటాంగ్ ఆదిపుర్న'ను మోదీకి బహూకరించిన విషయం తెలిసిందే.రెండు రోజుల పర్యటన నిమిత్తం ఉజ్బెకిస్థాన్ వెళ్లిన ప్రధాని మోదీకి తాష్కెంట్‌లో ఘన స్వాగతం లభించింది. అధ్యక్షుడు మిర్జియోయెవ్ స్వయంగా మోదీకి స్వాగతం పలికారు. అనంతరం ఇరు నేతల మధ్య ప్రతినిధుల స్థాయి చర్చలు జరిగాయి. ఈ సమావేశంలో విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. తన పర్యటనలో భాగంగా, ప్రధాని మోదీ ఓ ప్రత్యేక యోగా సెషన్‌ను వీక్షించారు. ఉజ్బెకిస్థాన్‌కు చెందిన 52 మంది యోగా అభ్యాసకులు ఇందులో పాల్గొన్నారు. వారి ప్రదర్శనను ప్రశంసించిన మోదీ, ఉజ్బెకిస్థాన్‌ను యోగాతో అనుసంధానిస్తున్నందుకు అధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలిపారు. 'ఉజ్బెకిస్థాన్ యోగాను ప్రేమిస్తోంది!' అంటూ ఈ వీడియోను తన ఎక్స్ ఖాతాలో పంచుకున్నారు. ఈ ఏడాది జూన్‌లో అహ్మదాబాద్‌లో జరిగిన ప్రపంచ యోగాసన ఛాంపియన్‌షిప్‌లో పాల్గొన్న ఆరుగురు క్రీడాకారులు కూడా ఈ ప్రదర్శనలో ఉండటం విశేషం.



## అది ఆర్ఎస్ఎస్ ఉపయోగించే పాత ట్రిక్: అసదుద్దీన్ ఒవైసీ

- మోహన్ భగవత్ వ్యాఖ్యలు ఆర్ఎస్ఎస్ ఆడే పాత నాటకమని విమర్శించిన ఒవైసీ
- ఆర్ఎస్ఎస్‌కు రెండు నాల్కల ధోరణి ఉంటుందని ఆరోపణ

ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ చేసిన తాజా వ్యాఖ్యలపై ఎంఐఎం అధినేత, హైదంవత్ పేర్కొన డంపై ఒవైసీ స్పందిస్తూ.ది పంచు కున్నారు.ఆర్ఎస్ఎస్ఒవైసీ ఆరోపిం చారు. ముస్లింలు, ఇతర మైనారిటీల పట్ల వారి ప్రధాన సిద్ధాంతకర్తలు, రచయితలు ఏం చెప్పారో ఆర్ఎస్ ఎస్ ఎన్నడూ ఖండించలేదని గుర్తుచేశారు.

## కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి.. అసలు విషయం చెప్పిన మహేశ్ గౌడ్

● కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి హామీ ఇచ్చింది వాస్తవమేనన్న టీపీసీసీ చీఫ్ ● రాజకీయ సమీకరణాల వల్లే పదవి ఇవ్వడంలో ఆలస్యం జరిగిందని వెల్లడి ● సెప్టెంబర్ నాటికి పార్టీలోని అన్ని సమస్యలు పరిష్కారమవుతాయని ధీమా ● అసంతృప్తులు, నామినేటెడ్ పదవుల భర్తీపై వచ్చే నెలలో స్పష్టత ● కాంగ్రెస్ ఒక మహాసముద్రమని, అభిప్రాయాలు చెప్పే స్వేచ్ఛ ఉంటుందని వ్యాఖ్య

తెలంగాణ కాంగ్రెస్‌లో నెలకొన్న అంతర్గత పరిణామాలపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తామని హామీ ఇచ్చింది నిజమేనని ఆయన అంగీకరించారు. అదే సమ యంలో, పార్టీలో నెలకొన్న చిన్న చిన్న అసంతృప్తులు, నామినేటెడ్ పదవుల భర్తీ వంటి అంశాలన్నీ సెప్టెంబర్ నాటికి కొలిక్కి వస్తాయని స్పష్టం చేశారు.

# మార్పు కోదాడ నుంచే ప్రారంభం..

**ఎమ్మెల్సీ అభ్యర్థిగా డాక్టర్ బట్టు శ్రీహరికి సంపూర్ణ మద్దతు..**

**ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉద్యమకారులకు ప్రాధాన్యం ఇవ్వాలి.**

**ఉద్యమకారులకు ఎమ్మెల్సీ పదవులు దక్కాలి.**

**కేజీ టు పీజీ విద్యాసంస్థల చైర్మన్ గింజల రమణారెడ్డి.**

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఆగస్టు 30

మునగాల:?రాబోయే శాసనమండలి ఎన్నికల్లో తెలంగాణ ఉద్యమకారులకు ప్రత్యేక గుర్తింపు లభించాలని, ఈ దిశగా మార్పు కోదాడ నుంచే ప్రారంభం కావాలని కేజీ టు పీజీ తెలంగాణ గుర్తింపు పొందిన విద్యాసంస్థల చైర్మన్ గింజల రమణారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం కోదాడ పట్టణంలోని ఎమ్మెస్ కళాశాల ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్రం - ఉద్యమ ఆకాంక్షలు అనే అంశంపై మేధావులు, కళాశాల యాజమాన్యాలు, పూర్వ విద్యార్థులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు.?ఈ సందర్భంగా గింజల రమణారెడ్డి మాట్లాడుతూ రాబోయే ఉమ్మడి నల్గొండ - ఖమ్మం - వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం నుంచి పోటీ పడుతున్న ఉస్మానియా జేఏసీ నాయకుడు, విద్యావంతుడు, గిరిజన బిడ్డ డాక్టర్ బట్టు శ్రీహరికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు వెల్లడించారు. సామాన్య, బహుజన కుటుంబం నుంచి వచ్చిన శ్రీహరి విద్యా రంగంలో విశేష సేవలు అందిస్తున్నారని కొనియాడారు. బహుజన, గిరిజన అభ్యర్థి అయిన ఆయనను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించిందన్నారు. అన్ని రాజకీయ పార్టీలు, విద్యావంతులు, ఉద్యోగులు, పట్టభద్రులు శ్రీహరికి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఈసమావేశంలో బట్టు శ్రీహరి, పందిరి నాగిరెడ్డి, వెంపటి వెంకటేశ్వరరావు, రాయపూడి చిన్ని, పిల్లుట్ల శ్రీను, జహీర్, బట్టు శివాజీ, గుండె పంగు రమేష్, పంది కళ్యాణ్, కొండ సైదయ్య, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.



# బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేస్తాం

**బి.సి.విద్యార్థిసంఘం**

**జాతీయప్రధానకార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్..**

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఆగస్టు 30

మునగాల:జిల్లాలో బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేస్తామని బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ అన్నారు జిల్లాలో నూతన కమిటీలు వేస్తూ సంఘ బలోపేతానికి కృషి చేస్తామని అందులో భాగంగా బీసీ యువజన సంఘం మునగాల మండల అధ్యక్షుడు గా బాల బోయిన నగేష్ గౌడ్ ..... బీసీ ఉద్యమ రథసారథి రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య బీసీ సంక్షేమ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ర్యాగ అరుణ్ కుమార్, ఆదేశాల మేరకు బీసీ యువజన సంఘం మునగాల మండల అధ్యక్షుడుగా తిమ్మారెడ్డిగూడెం గ్రామానికి చెందిన బాల పోయిన నగేష్ గౌడ్ నీ నియమిస్తూ జిల్లా కమిటీల ఇంచార్జ్ బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ గురువారం నాడు నియామక పత్రం అందజేశారు ఈ సందర్భంగా నూతనంగా నియామకమైన నగేష్ గౌడ్ మాట్లాడుతూ, గ్రామ గ్రామాన బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేస్తానని నా నియమకని సహకరించిన డాక్టర్ ర్యాగ అరుణ్ పచ్చిపాల రామకృష్ణ యాదవ్ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలంపల్లి సుధాకర్ గౌడ్, ల కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# బడుగు బలహీన వర్గాలపై దాడులా..

**ఇదేనా కాంగ్రెస్ సామాజిక న్యాయం.**

**కోదాడలో బీసీ జనసభ, యాదవ హక్కుల పోరాట సమితి ఆగ్రహం.**

**రాహుల్ గాంధీ జోడో యాత్ర ఇచ్చే సందేశం ఇదేనా...**

**కాంగ్రెస్ వైఖరిపై బహుజనుల నిలదీత..**

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఆగస్టు 30

మునగాల:?బడుగు, బలహీన వర్గాల ప్రజలపై అక్రమ కేసులు బనాయించి దాడులకు పాల్పడడమే కాంగ్రెస్ ప్రభుత్వం చెప్తున్న సామాజిక న్యాయమా అని బీసీ జనసభ, యాదవ హక్కుల పోరాట సమితి నాయకులు నిలదీశారు. ఆదివారం కోదాడ పట్టణంలో మదలా ఉపేందర్ యాదవ్, గంధం కనకమ్మకులకు మద్దతుగా వివిధ బీసీ సంఘాల ఆధ్వర్యంలో కోదాడలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో నాయకులు మాట్లాడారు.కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా సామాజిక న్యాయం కోసం పాదయాత్రలు, జోడో యాత్రలు చేస్తుంటే తెలంగాణలో కాంగ్రెస్ పాలనలో ఎస్సీ, ఎస్టి, బీసీలపై దాడులు జరగడం దారుణమన్నారు. మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, రాఖీ పండగ రోజు మీరు మీ సోదరితో ఎంతో సంతోషంగా రాఖీ కట్టించుకోవచ్చు. కానీ మా అక్కాచెల్లెళ్లు తమ సోదరుడికి రాఖీ కట్టడానికి వస్తే వారిపై దాడులు చేసి, అసభ్యకరంగా ప్రవర్తిస్తారా అని ప్రశ్నించారు. బాధితులకు తక్షణమే న్యాయం చేసి, బాధ్యుడైన సీఐ శివశంకర్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని, ఉపేందర్‌పై మోపిన అక్రమ కేసులను ఎత్తివేయడంతో డిమాండ్ చేశారు.డబ్బా షాప్ ను పునరుద్ధరించి, ఆమెకు జీవనోపాధి కల్పించి నష్టపరిహారం చెల్లించాలని స్పష్టం చేశారు. డిమాండ్లను పరిష్కరించకపోతే హ్యూమన్ రైట్స్ కమిషన్, మహిళా కమిషన్‌ను ఆశ్రయించడంతో పాటు హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షులు రాజారాం యాదవ్, యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్, లోడంగి గోవర్ధన్, మేకల కృష్ణయ్య యాదవ్, రవి యాదవ్, జటంగి వెంకట నరసయ్య యాదవ్, రేణుక యాదవ్ తదితరులు పాల్గొన్నారు.





# మహేష్ కుమార్ మార్క్ ఎక్కువైయ్యిందనే టార్గెట్ చేశారా?

రేవంత్ రెడ్డి ఆచీతూచి నిర్ణయం తీసుకున్నారని, తనకు అత్యంత నమ్మకస్తుడిగా ఉండే మహేష్ కుమార్ గౌడ్ కు టీపీసీసీ అధ్యక్షుడి పదవి దగ్గడంలో కీలక పాత్ర పోషించారనే వాదనలున్నాయి. ఇన్నాళ్లు అత్యంత సన్నిహితంగా ఉండే మహేష్ కుమార్ గౌడ్ పై ఇలా అనుకూల మీడియాలో వ్యతిరేక వార్తలు వస్తుంటే, పనిగట్టుకు మరీ పార్టీ పరువు తీస్తుంటే రేవంత్ రెడ్డి ఎందుకు మౌనంగా ఉన్నారనేవారు లేకపోలేదు. రాష్ట్ర వ్యవహారాలు తనకు తెలియకుండా నేరుగా ఢీల్లీకి సమాచారం ఇస్తు న్నాడని, బండి విషయం లోనూ పార్టీ పరువు పోయేలా వ్యవహరించారనేది హైక మాండ్ దృష్టికి తీసుకెళ్లారని, ముఖ్యంగా ఇటీవల కాలంలో మహేష్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ మళ్లీ రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే, బీసీ అభ్యర్ది ఈసారి సీఎం అవుతారంటూ చేసిన వ్యాఖ్యలు రేవంత్ ఆగ్రహానికి కారణ మయ్యాయనే వాదనలూ ఉన్నాయి. వీటికితోడు ఆ కథనాలు ప్రసారం చేస్తున్న మీడియా ఛానెల్ కు చెందిన బంధువుకు మహబూబాబాద్ డీసీసీ పదవి ఇవ్వలేదని కావాలనే టార్గెట్ చేశారనే ఆరోపణలున్నాయి.

## గ్రూపు రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ అనే విమర్శలు?

తెలంగాణ కాంగ్రెస్ అంటే గ్రూపు రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ అనే విమర్శలు ఉండనే ఉన్నాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత కాస్త కట్టడి చేసినప్పటికీ , తాజాగా టీపీసీసీని ప్రభుత్వ అనుకూల మీడియా ఛానెల్ టార్గెట్ చేయడంతో మళ్లీ గ్రూపు రాజకీయాలు తెరపైకి వచ్చినట్లయ్యింది. ఇప్పటికే మహేష్ కమార్ గౌడ్, ఏఐసీసీ వ్యావహరాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నాటరాజ్ లు ఓ వర్గం, సీఎం రేవంత్ టీమ్ మరో వర్గంగా విడిపోయి పార్టీలో అంతర్గత పోరు జరుగుతోందనే వాదనలున్నాయి. వెలుగుమట్ల, హెచ్ సీయూ ల్యాండ్ విషయంలో రేవంత్ కు వ్యతిరేకంగా హైకమాండ్ నిర్ణయాలు తీసుకోవడం వెనుక మహేష్ హస్తం ఉందని అందుకే టీపీసీసీని టార్గెట్ చేస్తున్నారని వినిపిస్తోంది. మహేష్ కుమార్ గౌడ్ తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా అధికారం చేపట్టిన తరువాత పార్టీ కేడర్ ను కలుపుకు పోవడంలో విఫలమయ్యారనే విమర్శలున్నాయి.

పథకాలను గ్రామాల్లోకి తీసుకెళ్లడంలో వెనుకబడ్డారా?

ప్రభుత్వ పథకాలను రాష్ట్ర వ్యాప్తంగా క్యాడర్ ద్వారా గ్రామా ల్లోకి తీసుకెళ్లడం లో వెనుకబడ్డారనేవారు లేకపోలేదు. గాంధీ భవన్ కు వచ్చుడు తక్కువ, విదేశాలకు వెళ్లడం ఎక్కువ అనే ఆరోపణలున్నాయి. ఇలా వీటిలో కొంత వరకూ వాస్తవాలున్నప్పటికీ , టీపీసీసీ వల్లనే పార్టీ తిరిగి అధికారంలోకి రాదని, ప్రభుత్వ పనితీరే మళ్లీ గెలిపించాలా వద్దా అని డిసైడ్ చేస్తుందనేవారు లేకపోలేదు. ఇలా సాకులు కావాలంటే లక్షల్లో వెతకొచ్చు. వదిలేయాంటే అంతకు మించి ఉన్నా లైట్ తీసుకోవచ్చు అనేలా ప్రస్తుత తీరు కనిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే మహేష్ కుమార్ ను పొమ్మనలేక పొగపెట్టేశారనే వాదనలు వినిపిస్తున్నాయి.మహేష్ కుమార్ గౌడ్ స్పందిస్తూ తనపై మీడియాలో ప్రసారమవుతున్న కథనాలకు కార్యకర్తలు అధైర్య పడొద్దని, మీడియాను గౌరవించడం మన భాద్యత, కాలం అన్నింటికీ సమాధానం చెబుతుందంటూ ప్రకటన విడుదల చేశారు.

# శివన్నగూడెం ప్రాజెక్టును వెంటనే పూర్తి చేయాలి

**రాచకొండ ఎత్తిపోతల పథకానికి మంజూరు ఇవ్వాలి**

**అసెంబ్లీలో గళమెత్తాలి..**

**హరీశ్‌రావుకు భాస్కర్ వినతి**

గట్టుప్పల్ ,నీలగిరి వార్తా ప్రతినిధి, ఆగస్టు 30:

సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న శివన్నగూడెం ప్రాజెక్టు పనులను ప్రభుత్వం వెంటనే పూర్తి చేయాలని ఈఎల్‌వీ ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ కోరారు. అదేవిధంగా రాచకొండ ఎత్తిపోతల పథకానికి తక్షణమే మంజూరు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ రెండు అంశాలను రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, ప్రాజెక్టుల పనులు త్వరితగతిన పూర్తయ్యేలా కృషి చేయాలని బీఆర్ఎస్ శాసనసభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావును కోరారు. ఆదివారం హైదరాబాద్‌లో హరీశ్‌రావును భాస్కర్ కలిసి ప్రాజెక్టుల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ.. శివన్నగూడెం ప్రాజెక్టు పనులు చాలాకాలంగా పెండింగ్‌లో ఉండటంతో ఆయకట్టు రైతులు సాగునీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రాజెక్టు పూర్తయితే ఆయకట్టు రైతులకు సాగునీటి ప్రయోజనం కలగడంతోపాటు ఈ ప్రాంత వ్యవసాయ రంగానికి ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు.రాచకొండ ఎత్తిపోతల పథకానికి మంజూరు లభిస్తే మునుగోడు ప్రాంతంలోని సాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని భాస్కర్ తెలిపారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ రెండు ప్రాజెక్టుల అంశాలను అసెంబ్లీలో బలంగా ప్రస్తావించి, ప్రభుత్వం నుంచి త్వరితగతిన చర్యలు తీసుకునేలా కృషి చేయాలని హరీశ్‌రావును కోరినట్లు చెప్పారు. వీరి వెంట ఈ ఎల్వి డైరెక్టర్ అశోక్ తదితరులు ఉన్నారు.



# బీసీ కాలనీలో మురుగు నీటి కంపు...

**కాల్వల్లో చెత్తాచెదారం...- ఇబ్బందులు పడుతున్న కాలనీవాసులు....!**

**పట్టించుకోని పంచాయతీ సెక్రెటరీ...**





నీలగిరి వార్త న్యూస్ రిపోర్టర్ పూర్ణచంద్ర ఆగస్టు :30

పెద్దకడబూరు మండలం 7వ వార్డులో దుర్గంధంతో ప్రజలు విసుగెత్తిపోతున్నారు. మురుగునీటి కాల్వనిండి నెలరోజులవుతున్నా పట్టించుకోకపోవడంతో దుర్వాసన వెదజల్లుతోంది. మా కాలనీ పట్టించుకోవడంలేదని కాలనీవాసులు వాపోతున్నారు. మురుగుకాల్వ చెత్తాచెదారంతో నిండి ప్రవాహం నిలిచిపోయింది. పెద్దకడబూరు మండలంలోని కల్వకుంట బైపాస్ రోడ్డు వెళ్లే ప్రధానరోడ్డును అనుకొని ఉన్న మురుగు కాల్వలు నిండి పోయాయి. దీంతో ఈగలు, దోమలతో రోగాలపాలవుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మురుగు కాల్వను శుభ్రం చేయించాలని కాలనీవాసులు కోరుతున్నారు....

# ప్రజావాణికి అధికారులు హాజరు కావాలి:కలెక్టర్ అంకిత్

నీలగిరి వార్త



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని శాఖల జిల్లా అధికారులు ఉదయం 10గంటలకు హాజరుకావాలని సూచించారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని పేర్కొన్నారు.సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లా ప్రజల సౌకర్యార్థం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో కొత్తగూడెం ఆర్డీవోకార్యాలయంలో జిల్లాలోని అన్నీ మండల పరిషత్ కార్యాలయాలలో ప్రజావాణి నిర్వహించబడుతుందని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# ప్రజా సమస్యలపై ప్రత్యక్ష పోరాటం

### అట్టేపల్లి రామప్రభు..

### ఎం.ఎ.నగర్ కాలనీలో ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్న రామప్రభు..

**మియాపూర్ నీలగిరి వార్త ..**

మియాపూర్ డివిజన్ ప్రజా సమస్య లపై ప్రజల మధ్యకు వెళ్లి వారి సమస్యలను స్వయంగా తెలుసుకుంటూ, వాటి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న అట్టేపల్లి రామప్రభు ఎం. ఎ.నగర్ కాలనీని సందర్శించారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజలతో నేరుగా సమావేశమై, అక్కడ నెలకొన్న ప్రధాన సమస్యలపై చర్చించారు. ముఖ్యంగా డ్రైనేజీ, వీధి దీపాలు, రోడ్లు సమస్యలను స్థానికులు రామప్రభు దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా పరిశీలించిన రామప్రభు , ప్రజల సమస్యలను కేవలం విని వెళ్లడం కాదు పరిష్కారం జరిగే వరకు ప్రజల పక్షాన నిలబడటమే నా బాధ్యత అని స్పష్టం చేశారు. కాలనీలోని సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, ప్రతి సమస్యకు పరిష్కారం చూపించే దిశగా తన వంతు కృషి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలపై నిరంతరం స్పందిస్తూ, ప్రజల మధ్యే ఉంటూ ప్రజల కోసం పనిచేయడమే తమ లక్ష్యమని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎం. ఎ నగర్ కాలనీ వాసులుఅనిల్ ముదిరాజ్, శరత్, యాదయ్య, దశరథ్, నరసింహ గౌడ్, , గణేష్ గౌడ్, సాకలి మారుతి , గురు పాండు, రామస్వామి, శంకర్ నాయక్, తిరుమల సాగర్, మహేష్.బి, పి. శ్రీనివాస్, రామ కృష్ణ,యాదయ్య, గోపాల్, బలరాజ్, నాని, కాసయ్య, వేణుగోపాల్ రెడ్డి, కురుమూర్తి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.ఏ ఆర్ పి టీమ్ సభ్యులు అట్టేపల్లి పురుషోత్తము,అడప అజయ్, అట్టేపల్లి ప్రశాంత్, కడారి రాజు, ఎం. సాయి గౌడ్, కె. శ్రీను, టి. ప్రదీప్, శేఖర్ ముదిరాజ్, పల్లాపు శ్రీను,బి.నవీన్,ఎస్.శివ,ఎస్.గణేష్,టి.శ్రీకాంత్,మహేష్ ,కె.నాని,నరసింహ పి.వెంకటస్వామి, సత్యం, పవన్ చక్రవర్తి, ఎన్. చంద్రశేఖర్, పింటూ, తదితరులు పాల్గొన్నారు.ప్రజల మధ్యే ఉంటాం ప్రజల సమస్యలపై పోరాడుతము పరిష్కారం సాధించే వరకు వెనక్కి తగ్గం అని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.



# కాంగ్రెస్ 1000రోజుల వైఫల్యాలపై బీఆర్ఎస్ సమరభేరి..

### - సెప్టెంబర్ 2 నుండి 10వ తేదీ వరకు నిరసన కార్యక్రమాలు

### - తాండూరులో సమీక్ష సమావేశం

**- బీఆర్ఎస్ శ్రేణులకు పైలెట్ రోహిత్ రెడ్డి దిశానిర్దేశం..**

తాండూరు, ఆగస్టు 30 : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తవుతున్న సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తాండూరులో చేపట్టనున్న నిరసన కార్యక్రమాలపై పైలెట్ రోహిత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆదివారం సాయంత్రం తాండూరులోని పైలెట్ రోహిత్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో సెప్టెంబర్ 2 నుండి 10 వ తేదీ వరకు నియోజకవర్గంలో చేపట్టనున్న కార్యక్రమాలపై పార్టీ నాయకులతో సమీక్షించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలు, ఆరు గ్యారంటీల వైఫల్యాలు, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా చేపట్టనున్న కార్యక్రమాలను విజయవంతం చేయాలని పైలెట్ రోహిత్ రెడ్డి పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.నియోజకవర్గ కేంద్రంతో పాటు మండల కేంద్రాలు, గ్రామాల్లో చేపట్టనున్న నిరసన కార్యక్రమాల్లో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.




# అన్నివర్గాల సంక్షేమం బిజెపితోనే సాధ్యం





### - బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలో కమీషన్లు, పర్సంటేజీల దోపిడి తంతు

### - కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి

**తాండూరు, ఆగస్టు 30 :**

దేశంలో అన్ని వర్గాల సంక్షేమం ఒక బీజేపీతో మాత్రమే సాధ్యమని, ప్రధాని నరేంద్ర మోడి ద్వారానే సుభిక్ష పాలన అందుతోందని కేంద్ర బొగ్గు, గనులశాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి అన్నారు. ఆదివారం తాండూరు పట్టణం వీరశైవ కళ్యాణ మండపంలో వికారాబాద్ జిల్లా బీజేపీ జిల్లా అధ్యక్షులుగా యు.రమేష్ కుమార్ పదవి ప్రమాణ స్వీకారోత్సం కార్యక్రమానికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే 18 కోట్ల సభ్యత్వం కలిగిన అతిపెద్ద పార్టీ బీజేపీనే అని అన్నారు. 12 ఏండ్లుగా బీజేపీ, ప్రధాని నరేంద్ర మోడి, అమిషాల ఆధ్వర్యంలో ఎలాంటి దుర్వినియోగం, అవినీతి లేని పాలన అందిస్తున్నారని అన్నారు. కరోనా సమయంలో దేశ ప్రజలకు విశేష సేవలను అందించిందని గుర్తుచేశారు. పేదలకు రేషన్ బియ్యం, సంక్షేమ పథకాలు, రైతులకు ఆర్థిక సాయం పథకాలను అమలు చేస్తుందని అన్నారు. రాహుల్ గాంధీ ఇదంతా ఓర్వలేక మోడి రాజీనామ చేయాలని డిమాండ్ చేస్తున్నారని విమర్శించారు. దేశంలో పేదలకు సంక్షేమ పథకాలు అమలు చేసినందుకు రాజీనామా చేయాలా, దేశంలో ఉగ్రవాదం, మతకలహాలు లేకుండా చేసినందుకు రాజీనామా చేయాలా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ దేశంలో బీసీలను ప్రధాన మంత్రి, రాష్ట్రాలను ముఖ్యమంత్రులుగా చేసిందా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ హయాంలోనే లక్షల కుంబకోణాలు చేసిందని ఆరోపించారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రాన్ని కమీషన్లు, పర్సంటేజీల పాలనగా మార్చిందని విమర్శించారు. రియల్ ఏస్టేట్ చేయాలన్నా, ప్లాట్లు కొనాలన్నా, భవనం కట్టాలన్నా.. కమీషన్లు, పర్సంటేజీలను వసూలు చేస్తున్నారని ఆరోపించారు. గతంలో పదేళ్లు పాలించిన బీఆర్ఎస్ పార్టీ, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాన్ని దోచుకుంటున్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి, చేయాలన్నా, అవినీతి లేని పాలన జరగాలన్నా తెలంగాణ గడ్డపై బీజేపీ జెండా ఎగరాలని అన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. అదేవిధంగా వికారాబాద్ జిల్లాలో జిల్లా అధ్యక్షులు యు.రమేష్ కుమార్ ఆధ్వర్యంలో అందరు ఐక్యమత్యం, సమిష్టిగా పనిచేసి మూడు నియోజకవర్గాల్లో బీజేపీ గెలిచే విధంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చేవేళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.గౌతమ్ రామ్, మాజీ ఎమ్మెల్యేలు, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండలాల నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి నియోజకవర్గం మక్తా మహబూబ్ పేట్ లో టి ఆర్ ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

శేరిలింగపల్లి నియోజకవర్గం లో తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన తెలంగాణ రక్షణ సేన జెండా పండుగలో భాగంగా తెలంగాణ రక్షణ సేన టి ఆర్ ఎస్ జెండా శేరిలింగంపల్లి లో 241- మక్తా మహబూబపేట్ డివిజన్ లో 3 వ తెలంగాణ రక్షణ సేన జెండా దిమ్మని వాసిలి చంద్ర శేఖర్ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్మించడం జరిగింది. ఆదివారం రోజు తెలంగాణ రక్షణ సేన శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇన్చార్జ్ వాసిలి చంద్ర శేఖర్ ప్రసాద్ ముఖ్య అతిధి గా పాల్గొని మక్తా మహబూబపేట్ డివిజన్ లో డివిజన్ అధ్యక్షులు గుండె దయానంద్ ముదిరాజ్ ఆధ్వర్యంలో భారీ ర్యాలి నిర్వహించి మక్తా మహబూబపేట్ చౌరస్తా లో బహిరంగ సభ నిర్వహించి తెలంగాణ రక్షణ సేన జెండా ని ఘనంగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సభలో తెలంగాణ రక్షణ సేన పార్టీ అధికారం లోకి రాగానే టి ఆర్ ఎస్ పార్టీ అమలు చేసే పాంచజన్యం గురించి మరియు సామజిక న్యాయ తెలంగాణ గురించి వాసిలి ప్రజలకు తెలియచేయడం జరిగింది.రాబోయే 2028 అసెంబ్లీ ఎలక్షన్స్ లో టి ఆర్ ఎస్ విజయం పక్కా అని కవితక్క తెలంగాణ కి మొట్ట మొదటి మహిళా సీఎం కావడం పక్కా అని వాసిలి తెలియచేసారు. ఈ భారీ ర్యాలీ లో మరియు జెండా ఆవిష్కరణ కార్యక్రమం లో టి ఆర్ ఎస్ మక్తా మహబూబపేట్ డివిజన్ అధ్యక్షులు గుండె దయానంద్ ముదిరాజ్, లావణ్య, ఎస్. సురేష్ ముదిరాజ్ షేక్ అస్లాం, సందీప్,కుమార్ కి విష్ణు చారీ , మురుగేసాన్, ప్రభు, ప్రభు ముదిరాజ్,లక్ష్మి, మాదవి, ప్రవీణ్, రఘు, మనోజ్, షేక్ వలి మరియు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ జెండా కార్యక్రమం విజయవంతం చేసినందుకు వాసిలి చంద్ర శేఖర్ ప్రసాద్ అందరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలియచేసారు.



# ప్రకృతి వ్యవసాయం ఆరోగ్య ప్రదాయిని

### - రైతులు తమ 10 ఎకరాల్లో ఒక ఎకరా ప్రకృతి వ్యవసాయానికి కేటాయించాలి

### - రసాయన ఎరువులతో భూసారం దెబ్బతినడంతో పాటు అనారోగ్య సమస్యలు

### - ఏకలవ్య ఫౌండేషన్ సేవలు వెలకట్టలేనివి

### - కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**తాండూరు, ఆగస్టు 30 :**

రసాయన ఎరువుల వినియోగంతో భూసారం క్రమంగా క్షీణించడమే కాకుండా, వాటితో పండించిన ఆహారాన్ని తీసుకోవడం వల్ల ప్రజలు అనేక అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని కేంద్ర బొగ్గు శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి అన్నారు. రైతులు ఇకనైనా ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లాలని ఆయన పిలుపునిచ్చారు.వికారాబాద్ జిల్లా తాండూరు మండలం జింగుర్తి సమీపంలోని ఏకలవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న సందీపని గురుకులంలో నిర్మించిన పలు భవనాలను ఆదివారం కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రైతులు తమకున్న పది ఎకరాల భూమిలో కనీసం ఒక ఎకరాన్ని ప్రకృతి వ్యవసాయానికి కేటాయించాలని కిషన్‌రెడ్డి సూచించారు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు, ప్రోత్సాహకాలు అందిస్తోందని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా భూమి సారాన్ని కాపాడటంతో పాటు ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారం అందించవచ్చుని పేర్కొన్నారు.

**ఏకలవ్య ఫౌండేషన్ సేవలు అభినందనీయం**

ప్రాచీన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, విలువలతో కూడిన విద్యను అందించేందుకు సందీపని గురుకులాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని కిషన్‌రెడ్డి అన్నారు. ప్రకృతి వ్యవసాయ కళాశాలతో పాటు విద్యార్థుల్లో నైతిక విలువలను పెంపొందించేలా గురుకులాన్ని నిర్వహిస్తున్న ఏకలవ్య ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బాగయ్యను ఆయన అభినందించారు. ఫౌండేషన్ చేస్తున్న సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. ప్రధాని నరేంద్ర మోదీ నిర్వహిస్తున్న ప్రజాదరణ పొందిన మన్ కీ బాత్ కార్యక్రమం 374వ ఎపిసోడ్‌ను కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డితో కలిసి వీక్షించారు. దేశ అభివృద్ధి, ప్రజల భాగస్వామ్యం తదితర అంశాలపై ప్రధాని సందేశాన్ని వారు ఆసక్తిగా విన్నారు. అలగే సందీపని గురుకుల విద్యార్థులు ప్రదర్శించిన 'బల భీమ' కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రాచీన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, వీరత్వాన్ని ప్రతిబింబించేలా విద్యార్థులు చేసిన ప్రదర్శన కార్యక్రమానికి హాజరైన అతిథులు, ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, ఏకలవ్య ఫౌండేషన్ ప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# రాఘవేంద్ర కాలనీలో మురుగు నీటి సమస్యల పరిశీలన

**కుత్బుల్లాపూర్ నీలగిరి వార్త ప్రతినిధి టి రమేష్ :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ (కుత్బుల్లాపూర్ డివిజన్) పరిధిలోని రాఘవేంద్ర కాలనీలో బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి పర్యటించారు. కాలనీ లో మురుగు నీరు మరియు వర్షపు నీటి నిల్వ సమస్యలపై కాలనీ వాసులతో కలిసి పర్యటించి, సమస్యలను అడిగి తెలుసుకొని, వాటిని వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను కోరారు .ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు బి.వి. నారాయణ, బి. సతీష్, ఎం. శ్రీనివాస్, సతీష్ చక్రవర్తి, సోలార్ శ్రీనివాస్, కే. ఉపేంద్ర, ఆర్. చంద్రమౌళి, సాయిలు, మల్లేష్ గౌడ్, రాములు గౌడ్, మహీందర్ రెడ్డి, రామానుజం, బాలరాజు, రంగారావు, బప్పన్న, కొమరయ్య, నిఖిల్, చందు, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ లో 26 వేల కోట్ల రూపాయలు ప్రయివేటు విద్యాసంస్థలు ఫీజులు పేరుతో లూటీ






### సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ

### ప్రయివేటు విద్యాసంస్థల కు కొమ్ము కాస్తున్న ప్రభుత్వం.

### సిపిఎం పార్టీ మేడ్చల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా విద్యా సదస్సు..

**కుత్బుల్లాపూర్ నీలగిరి వార్త ప్రతినిధి టి రమేష్ :**

ప్రగతి నగర్ లోని లీలా సుందరయ్య ఫంక్షన్ హాల్ లో సిపిఎం పార్టీ మేడ్చల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా విద్యా సదస్సు జరిగింది ఈ సదస్సుకు జిల్లా కార్యదర్శి కామ్రేడ్ సత్యం గారు అధ్యక్షత వహించారు. ముఖ్య ఉపన్యాసకులుగా ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ ఆమంచి నాగేశ్వర్ , సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని వివిధ మండలాల నుండి కార్యకర్తలు, ప్రజలు విద్యార్థులు, తల్లిదండ్రులు హాజరయ్యారు. విద్యా వైద్య రంగాలను ప్రతిష్టత కొరకు గత మూడు నెలల నుండి రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన సర్వేలలో భాగంగా మేడ్చల్ జిల్లాలో కూడా సర్వే నిర్వహించడం జరిగిందన్నారు . దానిలో విద్యా సంస్థలలో అవకతవకలు కనిపెట్టడం జరిగిందన్నారు . ఈ సదస్సులో కామ్రేడ్ సత్యం మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో 15 శాతం మంది ప్రైవేటు పాఠశాలల్లో 85% మంది విద్యార్థులు ఉన్నారు. ఆ సంఖ్య ఉన్నంత విద్యల్లోకి వెళ్ళేటప్పటికి ఐదు శాతం మాత్రమే ప్రభుత్వ కళాశాలలో ఉంటున్నారు. ముఖ్య ఉపన్యాసకులు ఆమంచి నాగేశ్వర్ మాట్లాడుతూ.. .ఈమధ్య ఢిల్లీలో జరిగిన నీట్ పేపర్ లీకేజీ వల్ల 20 లక్షల మంది రాస్తే ప్రత్యక్షంగా బాధితులు దాదాపు కోటి మంది ఉన్నారు. దీనివల్ల అనేకమంది చనిపోవడం జరిగింది. గత 12 సంవత్సరాల నుండి మీడియా కొంతమంది వ్యక్తుల చేతుల్లోకి వెళ్లిపోయింది. అయినప్పటికీ సోషల్ మీడియా ఉపయోగించడం బాగా పెరిగిందని అన్నారు. సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ మాట్లాడుతూ.. విద్యా వైద్యం పూర్తిగా ప్రభుత్వ పరిధిలోనే ఉండాలని మనం అడుగుతుంటే అన్ని ప్రైవేట్ చేస్తామని అంటున్నారు. ప్రస్తుతం 80% విద్యాసంస్థలు ప్రైవేట్ లోనే ఉన్నాయి. జూనియర్ కాలేజీలు 42 ప్రభుత్వంలో ఉంటే 350 ప్రైవేట్ లో ఉన్నాయి. ఇంజనీరింగ్ కాలేజెస్ కూడా మెజారిటీ ప్రైవేట్ లోనే ఉన్నాయన్నారు. దాదాపు 26 వేల కోట్ల రూపాయలు ప్రైవేట్ విద్యాసంస్థలు ఫీజులు పేరుతో లూటీ చేస్తూ ఉన్నాయని ఆరోపించారు ఈ సదస్సులో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రవి, అశోక్, శ్రీనివాసులు, రాజశేఖర్ మరియు జిల్లా కమిటీ సభ్యులు రాథోడ్ సంతోష్, బి.వెంకట రామయ్య, లింగస్వామి,నరేష్, లక్ష్మణ్,శ్రీనివాస్ సిపిఎం మండల డివిజన్ జిల్లా నాయకులు పాల్గొన్నారు, అలాగే దాదాపు 400 మంది వరకు విద్యార్థులు, ప్రజలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సామాజిక కార్యక్రమాలకు వేదికలు కమ్యూనిటీ హాళ్లు

## బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ నీలగిరి వార్త ప్రతినిధి టి రమేష్ :**

సూరారం డివిజన్ లక్ష్మీ నగర్ లో నూతనంగా నిర్మించనున్న లక్ష్మీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన భవన నిర్మాణ పనులకు బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఐక్యతకు, సామాజిక కార్యక్రమాల నిర్వాహణకు చక్కటి వేదికలు కమ్యూనిటీ హాళ్లు అని అన్నారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను కమిటీ సభ్యులు త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, సురేష్ రెడ్డి, లక్ష్మీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షురాలు అమృత రెడ్డి, ప్రధాన కార్యదర్శి శంకర్ రావు, నాయకులు ఇంద్రసేన గుప్తా, యాదిరెడ్డి, రాఘవ రెడ్డి, సురేష్, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, సీనియర్ నాయకులు కొండకల్ల శ్రీనివాస్ రెడ్డి, వారాల వినోద్, కోల శ్రీకాంత్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# దుర్గమ్మ దయ భక్తులందరిపై సంపూర్ణంగా ఉండాలి

## బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ నీలగిరి వార్త ప్రతినిధి టి రమేష్ :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని 132 - జీడిమెట్ల డివిజన్ వినాయక్ నగర్ లో నూతనంగా నిర్మించిన దేవాలయంలో దుర్గా భవాని అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన, బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వినాయక నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు నదీమ్ రాయ్, ఆలయ కమిటీ సభ్యులు ఉ కాలనీవాసులు నర్సింగ్ రావు, మురళీ, జీ.యాదగిరి, పాండు, సుధా, వెంకటేష్, హరి బాబు, వి.శ్రీనివాస్, మానయ్య, అనంతయ్య, శ్రీనివాస్,కరీం, అతర్ భాస్కర్, బంధప్ప, సువర్ణ, రీతూ, రాణి, షీలా, నిర్మలా, శకుంతల, సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంటా సిద్ధిరాములు, కాలే నాగేష్, నరేందర్ రెడ్డి, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, సమ్మయ్య నేత, కాలే గణేష్, ఇస్మాయిల్, కుంటి మల్లేష్, బాల మల్లేష్, బాబీ, చంద్రశేఖర్ రెడ్డి, కుంట వేణు, డీజే రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# భారత్‌లో తొలిసారిగా అగ్రి డాక్టర్ ఉద్యమానికి నాంది





### వ్యవసాయ విద్యార్థులకు వృత్తి అవకాశాలపై దిశానిర్దేశం..

### ఒకే వేదికపై 24 మంది రంగ నిపుణులు

### 'ది ఫార్మిస్ట్ సమ్మిట్--2026'లో సుమారు 300 మంది విద్యార్థులకు మార్గదర్శనం

**కుత్బుల్లాపూర్ నీలగిరి వార్త ప్రతినిధి టి రమేష్ :**

వ్యవసాయ విద్యార్థులకు ఆధునిక వృత్తి అవకాశాలను పరిచయం చేయడంతో పాటు, రైతులకు క్షేత్ర స్థాయిలో నాణ్యమైన సాంకేతిక మార్గదర్శనం అందించే నిపుణులను తీర్చిదిద్దే లక్ష్యంతో నవ నిర్మాణ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ బాచుపల్లిలోని విజ్ఞాన జ్యోతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌లో 'ది ఫార్మిస్ట్ సమ్మిట్--2026'ను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సదస్సు ద్వారా భారతదేశంలోనే తొలిసారిగా 'అగ్రి డాక్టర్ ఉద్యమం'కు నాంది పలికినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా న్యాయవాది, వెన్నెల ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సుంకర నరేష్ హాజరై మాట్లాడారు. తాను రైతు బిడ్డగా, రైతుల కష్టాలను ప్రత్యక్షంగా తెలిసిన వ్యక్తిగా ఈ వేదికకు వచ్చానని తెలిపారు. ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సహా ఆధునిక సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో రైతులు కూడా సాంప్రదాయ పద్ధతులకే పరిమితం కాకుండా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని వ్యవసాయంలో ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో ఎండ్రిన్ వంటి ప్రమాదకరమైన పురుగు మందుల వినియోగంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న పరిస్థితులు పునరావృతం కాకూడదని ఆయన అన్నారు. రైతులకు సరైన సమయంలో సరైన సలహాలు అందించేందుకు శాస్త్రీయ పరిజ్ఞానం కలిగిన వ్యవసాయ నిపుణుల అవసరం ఎంతో ఉందన్నారు. ఇంటర్నెట్‌లో 'రైతు' అని వెతికితే బక్కచిక్కిన రైతు ఆకాశం వైపు చూస్తున్న దృశ్యమే కనిపించే పరిస్థితి మారాలని, రైతు అంటే సాంకేతిక పరిజ్ఞానంతో అభివృద్ధి సాధిస్తున్న ఆధునిక వ్యవసాయదారుడిగా ప్రపంచానికి కనిపించేలా చేయాల్సిన అవసరం ఉందన్నారు. యువత వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ కోర్సుల వైపు మరింతగా ఆకర్షితులు కావాలని సుంకర నరేష్ పిలుపు నిచ్చారు. వ్యవసాయ విద్యను కేవలం ఉద్యోగానికి పరిమితం చేయకుండా, రైతులకు సేవ చేయడంతో పాటు స్వయం ఉపాధి, అగ్రి బిజినెస్, సాంకేతిక వ్యవసాయం వంటి విస్తృత అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. సదస్సులో వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలకు చెందిన 24 మంది శాస్త్రవేత్తలు, నిపుణులు, పారిశ్రామికవేత్తలు, అభ్యుదయ రైతులు, అగ్రి బిజినెస్ ప్రతినిధులు, వృత్తి మార్గదర్శకులు పాల్గొన్నారు. వీరు వ్యవసాయ విద్యార్థులు, యువ వ్యవసాయ నిపుణులకు ఆధునిక వ్యవసాయ సాంకేతికత, అగ్రి బిజినెస్, ఉపాధి అవకాశాలు, రైతులకు క్షేత్రస్థాయి సలహాలు అందించే విధానాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. సుమారు 300 మంది వ్యవసాయ విద్యార్థులు, యువ వ్యవసాయ నిపుణులు ఈ కార్యక్రమంలో పాల్గొని నిపుణుల సూచనలు, మార్గదర్శకాలను పొందారు. వ్యవసాయ రంగంలో విద్యావంతులైన యువతకు కొత్త అవకాశాలను పరిచయం చేయడంతో పాటు, రైతు సమస్యలకు శాస్త్రీయ పరిష్కారాలు చూపగల 'అగ్రి డాక్టర్ల'ను తయారు చేయడమే ఈ ఉద్యమం ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. రైతు--వ్యవసాయ నిపుణుల మధ్య సాంకేతిక వారధిని బలోపేతం చేయడం ద్వారా వ్యవసాయ రంగంలో సానుకూల మార్పులు తీసుకురావచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని నవ నిర్మాణ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, అధ్యక్షుడు రాంబాబు పొన్నాన, ఉపాధ్యక్షురాలు అడ్వకేట్ సాయి జ్యోతి యు. జగదీశ్వరరావు పొన్నానతో పాటు సంస్థ సభ్యులు సమన్వయంతో నిర్వహించారు. వ్యవసాయ విద్యార్థులు, యువ నిపుణులకు వృత్తిపరమైన దిశానిర్దేశం అందించిన ఈ సదస్సు వ్యవసాయ రంగంలో కొత్త ఆలోచనలకు వేదికగా నిలిచింది.



# బిజెపి జిల్లా అధ్యక్షుడిగా యు. రమేష్ స్వీకారంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన

## నవాబుపేట మండలం బిజెపి పార్టీ ఉపాధ్యక్షులు లక్ష్మణ్

**నీలగిరి వార్తా వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట మండలం**

వికారాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షుడుగా యు రమేష్ ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో నవాబుపేట్ మండల బిజెపి ఉపాధ్యక్షులు పాల్గొని ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నవాబుపేట్ మండలంలోని పలు సమస్యలను జిల్లా అధ్యక్షులు యు రమేష్ దృష్టికి తీసుకువెళ్లి పార్టీ పరిష్కారానికి కృషి చేయాలని లక్ష్మణ్ కోరారు మండల అభివృద్ధి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అధ్యక్షుడితో చర్చించారు. అనంతరం బిజెపి మండల ఉపాధ్యక్షులు లక్ష్మణ్ మాట్లాడుతూ జిల్లా అధ్యక్షుడిగా మీ ప్రయాణం ఎలాంటి ఇబ్బందులు లేకుండా విజయవంతంగా సాగాలని ప్రజల సమస్యల పరిష్కారానికి మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు పార్టీ బలోపేతానికి అందరం కలిసి పనిచేస్తామని తెలిపారు



# సామాజికవేత్త ఫ్లెక్సీ వీఎస్ఎన్ మూర్తికి ఘన సన్మానం

### సమాజ సేవలోనే నిజమైన తృప్తి ఉంది: వీఎస్ఎన్ మూర్తి

### ఆదినారాయణ రెడ్డి సేవలు అభినందనీయం: పలువురు నేతల ప్రశంస

**కుత్బుల్లాపూర్ నీలగిరి వార్త ప్రతినిధి టి రమేష్ :**



కుత్బుల్లాపూర్: కుత్బుల్లాపూర్ ప్రాంతానికి చెందిన ప్రముఖ సామాజికవేత్త 'ఫ్లెక్సీ' వీఎస్ఎన్ మూర్తి పుట్టినరోజు వేడుకలను ఆయనను స్థానిక నాయకులు, అభిమానులు అత్యంత వైభవంగా సన్మానించారు. కుత్బుల్లాపూర్ టెంట్ హౌస్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు ఆవుల ఆదినారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొని మూర్తికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయనకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వీఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ... తన పుట్టినరోజున ఇటువంటి ఆత్మీయ సన్మానం ఏర్పాటు చేసిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. సమాజ సేవలోనే తనకు నిజమైన తృప్తి లభిస్తుందని, రాబోయే రోజుల్లో పేద ప్రజలకు, స్థానిక సమస్యల పరిష్కారానికి మరింత విస్తృతంగా సామాజిక సేవా కార్యక్రమాలు చేపడతానని స్పష్టం చేశారు. తన వంతుగా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తానని పేర్కొన్నారు.?అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు వక్తలు మాట్లాడుతూ... కుత్బుల్లాపూర్ టెంట్ హౌస్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు ఆవుల ఆదినారాయణ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. ఆదినారాయణ రెడ్డి కేవలం తన వ్యాపార రంగానికే పరిమితం కాకుండా, ఒక నమ్రత కలిగిన వ్యాపారవేత్తగా, సామాజిక కార్యకర్తగా సమాజానికి విశేష సేవలందిస్తున్నారని కొనియాడారు. కష్టాల్లో ఉన్నవారిని ఆదుకోవడంలో ఆయన ఎల్లప్పుడూ ముందుంటారని కొనియాడారు.?ఈ వేడుకల్లో కుత్బుల్లాపూర్ టెంట్ హౌస్ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ ట్రెజరర్ మల్లారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ మహేందర్, జనరల్ సెక్రటరీ శంకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ చిన్నలతో పాటు సభ్యులు గణేష్, మధు, నగేష్, నాగరాజు తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రైవేట్ భూములను నిషేధిత జాబితాలో చేర్చి రైతులకు, సామాన్యులకు అన్యాయం.





**రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు.**

**మేడ్చల్(అర్బన్) జిల్లా బీజేపీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన గిరివర్ధన్ రెడ్డి.**

**బీజేపీ జిల్లా కార్యాలయాన్ని ప్రారంభించిన రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు.**

**కుత్బుల్లాపూర్ నీలగిరి వార్త ప్రతినిధి టి రమేష్ :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని షాపూర్ నగర్ లో బీజేపీ జిల్లా కార్యాలయాన్ని రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు రామచందర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత భారాస ప్రభుత్వం 15 శాతం పర్సెంటీజీతో దోపిడీ చేస్తే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం 30 శాతం కమిషన్ తో ప్రజలను నిలువు దోపిడీ చేస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకురాబోతున్న జఖ=జు చట్టం ప్రజలకు శాపంగా మారబోతోందని, ఇప్పటికే ప్రైవేట్ భూములను నిషేధిత జాబితాలో చేర్చి రైతులకు, సామాన్యులకు తీరని అన్యాయం చేసిందని దుయ్యబట్టారు. ఈ కార్యాలయం ద్వారా ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తూ ప్రజలకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు.

**ప్రతి పేదవాడికి, పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ పోరాటం... ఈటెల రాజేందర్...**

ముఖ్య అతిథిగా హాజరైన మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ ప్రతి పేదవాడికి, పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ, నిరంతరం ప్రజలతో మమేకమై వచ్చే ప్రతి ఎన్నికలోనూ పార్టీని గెలిపించేలా కృషి చేయాలని జిల్లా అధ్యక్షుడు గిరివర్ధన్ రెడ్డికి సూచించారు. దేశంలోనే అతి పెద్దదైన మల్కాజిగిరి పార్లమెంట్ కు ప్రాతినిధ్యం వహిస్తూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజాసేవలో నా జీవితాన్ని గడుపుతానని పేర్కొన్నారు. అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన గిరివర్ధన్ రెడ్డి మాట్లాడుతూ చిన్నతనం నుండి పొలం పనులు చేసుకుంటూ, కాలేజీ రోజుల్లో ఏబీవీపీలో పని చేస్తూ, తెలంగాణ కోసం ఈటల తో కలిసి కొట్లాడిన తన అనుభవాలను గుర్తు చేసుకున్నారు. రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు నాయకత్వంలో, ఎంపీ ఈటల రాజేందర్ మార్గదర్శకత్వంలోశక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు.ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంటానని, ప్రతి కార్యకర్త సగర్వంగా తలెత్తుకొని నిలబడేలా జిల్లా పార్టీని అభివృద్ధి చేస్తానని ప్రకటించారు. తనకీ అవకాశమిచ్చిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అంతకు ముందు జిల్లా మాజీ అధ్యక్షుడు డా॥ ఎస్ మల్లారెడ్డి, గిరివర్ధన్ రెడ్డి కి లాంఛనంగా బాధ్యతలు అప్పగించారు.ఈ సందర్భంగా వివిధ కుల సంఘాల నాయకులు సాంప్రదాయ రీతిలో గిరివర్ధన్ రెడ్డి ని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లు, మూగ జయశ్రీ, కొల్లి మాధవి, రాష్ట్ర ఎస్టీ మోచ అధ్యక్షులు రవి నాయక్ , ఎస్సీ మోర్చా జనరల్ సెక్రెటరీ దాసి నాగరాజు. రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పా రెడ్డి , రాష్ట్ర అధికార ప్రతినిధులు సుధాకర్ శ్రీనివాస్ , ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్ జిల్లా ఓబీసీ అధ్యక్షులు శేఖర్ యాదవ్ మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు రాజ్యలక్ష్మి మహేందర్ , శ్రవణ్ జిల్లా ఇన్చార్జ్ మహేంద్ర, జిల్లా మాజీ అధ్యక్షులు మాధవరం కాంతారావు సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజుగారు ప్రీతం రెడ్డి మరియు జిల్లా నలుమూలల నుంచి డివిజన్ అధ్యక్షులు శక్తి కేంద్ర అధ్యక్షులు భూత్ అధ్యక్షులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# జెన్ జి ఉద్యమంలో మనం కూడా భాగస్వాములు కావాలి.

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్.**

**కుత్బుల్లాపూర్ నీలగిరి వార్త ప్రతినిధి టి రమేష్ :**

అఖిల భారత యువజన సమాఖ్య కుత్బుల్లాపూర్ మండల మహాసభ నేడు మఖ్దుం నగర్ సిపిఐ కార్యాలయంలో ఏ ఐ వై ఎఫ్ కార్యదర్శి వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ మహాసభలకు ముఖ్యతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్,ఏ ఐ వై ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సల్మాన్, సత్యప్రసాద్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు,ప్రతి ఒక్కరికి 15 లక్షల రూపాయలు, ఏమయ్యాయన్నారు.అవినీతికి వ్యతిరేకంగా లోక్పాల్ బిల్లు వంటి వాగ్దానాలు చేసి ఎన్నికలో గెలిచి ఎలాంటి హామీలను నిలబెట్టకుండా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను మూసివేయడం లేదా అని ఆరోపించారు. తన అనుచరులైన అదానీ అంబానీకి అమ్మడం చేసి లక్షలాది మంది పొట్టగొట్టిన చరిత్ర కేవలం బీజేపీకే ఉంటుందని అన్నారు.పరీక్షల లీక్ పై ఉద్యమం చేస్తే బీజేపీ ఆర్ ఎస్ ఎస్ బత్తాయిలు వాళ్లను నక్సలైట్లని,కమ్యూనిస్టులని,దేశ ద్రోహులని ప్రచారం చెయ్యడం సిగ్గుమాలిన పనని అన్నారు.చివరికి వాళ్లే ప్రజలకు క్షమాపణ కోరారని అన్నారు.నీట్ ఉద్యమం ఒక గుణపాఠమని కావున ఉద్యమం చేస్తే ఏదైనా సాధ్యమని దానికి నాయకత్వం నేటి యువతనే వహించిందని అన్నారు.అలంటి యువతను ఆదర్శం గా తీసుకోని ఇక్కడి యువత రాజకీయాల్లోకి వచ్చి అవినీతి కబ్జాకోరుల చేతిల నుండి మన సమాజాన్ని రక్షించి మంచి నాయకులుగా,ప్రజాప్రతినిధులుగా ఎదగాలని కోరారు.ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి స్వామి మాట్లాడుతూ యువత నిర్వహించే అన్ని ఉద్యమాలకు సిపిఐ మద్దతు ఉంటుందని అన్నారు. సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్ష కార్యదర్శులుగా ప్రవీణ్ కీర్తి కోశాధికారిగా వి సురేష్ లతోపాటు తొమ్మిది మంది ని ఆఫీస్ బేరాలుగా తీసుకోవడం జరిగింది.







# వికారాబాద్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులను పరిశీలించిన కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి

**-చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి- చేవెళ్ల శాసనసభ్యులు. కాలే యాదయ్య**





**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

నరేంద్ర మోదీ ప్రభుత్వ హయాంలో తెలంగాణ వ్యాప్తంగా ఏకకాలంలో 42 రైల్వే స్టేషన్లు అభివృద్ధి చెందుతున్నాయి. ఇందులో భాగంగా వికారాబాద్, తాండూరు, నాంపల్లి, సికింద్రాబాద్, మౌలాలి, చర్లపల్లి వంటి స్టేషన్లను అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో తీర్చిదిద్దుతున్నారు. అదనంగా, చర్లపల్లి టెర్మినల్ ను అత్యద్భుతంగా సిద్ధం చేశారు. రూ. 27 కోట్ల వ్యయంతో వికారాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ఈ స్టేషన్ ద్వారా రోజుకు సుమారు 15,000 మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుండగా, నిత్యం 60 రైళ్లు నడుస్తున్నాయి. ప్రయాణికుల సౌకర్యార్థం వెయిటింగ్ హాల్, వీఐపీ లాంజ్, మరియు పార్కింగ్ సదుపాయాలు కల్పిస్తున్నారు. ఈ ఏడాది చివరి నాటికి పనులన్నీ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. స్థానిక ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డితో కలిసి ఈ అభివృద్ధి పనులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. స్వాతంత్ర్యం తర్వాత ఉమ్మడి పాలనలో తెలంగాణ రైల్వే రంగం తీవ్ర అన్యాయానికి గురైంది. ప్రస్తుతం ఆ పరిస్థితి మారి, రాష్ట్రంలో రూ. 80 వేల కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టుల పనులు శరవేగంగా జరుగుతున్నాయి. డబ్లింగ్, ట్రిప్లింగ్, క్వాడ్రప్లింగ్ పనులతో పాటు రైల్వే లైన్లలో వంద శాతం విద్యుద్దీకరణ పూర్తి చేయబడింది. హైదరాబాద్ – సిద్దిపేట – జగిత్యాలమార్గంలో నెట్ వర్క్ ఏర్పాటు చేస్తున్నామని, ఇప్పటికే సిద్దిపేట వరకు సేవలు ప్రారంభమయ్యాయని తెలిపారు.రైల్వే ప్రమాదాలను నివారించేందుకు మోదీ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తెచ్చిన స్వదేశీ సాంకేతికత 'కవచ్' 'కవచ్ 2.0' తొలిసారిగా తెలంగాణ లోనే అమలవుతున్నాయి. అలాగే, స్వదేశీ సాంకేతికతతో తయారైన వందే భారత్ రైళ్లలో భాగంగా హైదరాబాద్ నుంచి 5 రైళ్లు అందుబాటులోకి వచ్చాయి.? కాజీపేటలో ఏర్పాటు చేస్తున్న రైల్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ పనులు ఇప్పటికే 90 శాతం పూర్తయ్యాయి. త్వరలోనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా ఇది ప్రారంభం కానుంది. ?భవిష్యత్తులో హైదరాబాద్ నుంచి బెంగళూరు మరియు పుణే నగరాలకు బుల్లెట్ రైళ్లు రానున్నాయి. విమాన ప్రయాణం కంటే వేగంగా సాగే ఈ బుల్లెట్ రైళ్ల ప్రాజెక్టులు గేమ్ ఛేంజర్గా నిలిచి, తెలంగాణలో పారిశ్రామికీకరణను వేగవంతం చేయడంతో పాటు నగరంలో ట్రాఫిక్ సమస్యను గణనీయంగా తగ్గిస్తాయి.?కాజీపేట, ఖమ్మం తర్వాత వికారాబాద్ ప్రజలే ఎక్కువగా రైలు ప్రయాణాలు చేస్తుంటారు. ఈ ప్రాంతంతో పాటు తెలంగాణలోని అన్ని ప్రాంతాలకు కనెక్టివిటీ పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోంది. రైల్వేతో పాటు వికారాబాద్ జిల్లాలో నేషనల్ హైవే (జాతీయ రహదారి) పనులను కూడా వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.






# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్ నీలగిరి వార్త ప్రతినిధి టి రమేష్ :**

ఐడిపిఎల్ చౌరస్తా వద్ద సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గౌడ కులస్తులకే పరిమితమైన నాయకుడు కాదని, సబ్బండ వర్గాల అభ్యున్నతి కోసం, అణగారిన వర్గాలకు సామాజిక న్యాయం అందించేందుకు పోరాడిన గొప్ప మహనీయుడని కొనియాడారు. ఆయన ఆశయాలు, పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.అనంతరం విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని ఇంత ఘనంగా నిర్వహించిన నిర్వాహకులు, స్థానిక కమిటీ సభ్యులను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో సర్దార్ పాపన్న గౌడ్ కమిటీ చైర్మన్ నందనం దివాకర్ అధ్యక్షులు గంగా శ్రీనివాస్ గౌడ్ , మాజీ కార్పొరేటర్ విజయ శేఖర్ గౌడ్ , ఆనంద్ గౌడ్ , ప్రభా గౌడ్ , జయ , టీ నర్సింగరావు గౌడ్, బుర్ర మణికంఠ గౌడ్, మీ శ్యామనారాయణ గౌడ్, ప్రభు, సంతోష్, సురేష్ గౌడ్, భూషణం గౌడ్, సంజు గౌడ్, రాజు గౌడ్, లక్ష్మణ్ గౌడ్, అనిల్, శివ గౌడ కుల పెద్దలు, స్థానిక నాయకులు, పలువురు ప్రముఖులు, కమిటీ సభ్యులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్కు ఘన నివాళులు అర్పించారు.





# తలసేమియా వ్యాధి నిర్మూలన సామాజిక బాధ్యత

**చిన్నారుల జీవితాల్లో వెలుగులు నింపడమే నిజమైన వేడుక**

**సంకల్ప వార్షికోత్సవంలో సీటీసీ అడిషనల్ డీసీపీ విజయ్‌బాబు**

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి ఆగస్టు 30:

తలసేమియా వ్యాధి నిర్మూలనకు సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ ఒక బాధ్యతగా పనిచేయాలని, బాధిత చిన్నారులకు అండగా నిలిచి వారి జీవితాల్లో వెలుగులు నింపడమే నిజమైన వేడుక అని సీటీసీ అడిషనల్ డీసీపీ విజయ్ బాబు పేర్కొన్నారు. సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ 16వ వార్షికోత్సవ వేడుకలను ఆదివారం ఖమ్మంలో ఘనంగా నిర్వహించారు. సంస్థ ఫౌండర్ అనిత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఈ.విజయ్‌బాబు మాట్లాడుతూ.. కేవలం వార్షికోత్సవాలు జరుపుకోవడమే కాకుండా, తలసేమియా బాధితుల సంఖ్యను తగ్గించేందుకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. సంకల్ప సంస్థ గత 16 ఏళ్లుగా అందిస్తున్న సేవలు మార్గదర్శనీయం అని కొనియాడారు. రక్తం కొరతతో ఏ ఒక్క తలసేమియా చిన్నారి ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో పోలీస్ శాఖ తరపున ఎల్లప్పుడూ పూర్తి సహకారం అందిస్తున్నామని, భవిష్యత్తులోనూ తమ మద్దతు కొనసాగుతుందని హామీ ఇచ్చారు. రక్తదానం చేయడం వల్ల ఒక ప్రాణాన్ని కాపాడవచ్చనే అవగాహనను ప్రతి ఒక్కరిలోనూ పెంచాలని ఆయన పిలుపునిచ్చారు. తలసేమియా బాధితులకు మెరుగైన జీవనాన్ని, భరోసాని అందించడమే మనందరి ప్రధాన లక్ష్యం కావాలని ఆకాంక్షించారు.

**పిల్లల ఆరోగ్యంతో పాటు ఉన్నత భవిష్యత్తు ముఖ్యం :**

సమాజంలో ఎదురయ్యే ఆరోగ్య సమస్యలను అధిగమిస్తూ పిల్లలు ఉన్నతమైన భవిష్యత్తును సాధించాలని ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి (జీజీహెచ్) డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ పిలుపునిచ్చారు. సొంత కుటుంబ సభ్యుల సమస్యలనే పట్టించుకోలేని వర్తమాన సమాజంలో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు రవి, అనిత బాధ్యతాయుతంగా పిల్లల సంక్షేమం కోసం సేవలు అందించడం విశేషమన్నారు. పిల్లలను సమాజంలో ఇతరులతో సమానంగా చూడాలని, వారి ఆరోగ్యం, భవిష్యత్తు పట్ల సమాజం సానుకూల దృక్పథంతో ముందుకు రావాలన్నారు



.పిల్లలతో ముఖాముఖి..కార్యక్రమంలో భాగంగా డాక్టర్ కిరణ్ కుమార్ తలసేమియా చిన్నారులతో నేరుగా ముచ్చటించి, వారి భవిష్యత్ లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు. చిన్నారుల తమ లక్ష్యాలను సాధించాలని, పూర్తి ధైర్యవంతులుగా ఎదగాలని సూచించారు. ఏఆర్ ఆర్ఐ కామరాజు మాట్లాడుతూ... తలసేమియా చిన్నారులకు ఎప్పుడు రక్తం అవసరమైనా రక్తదానం చేసేందుకు తాము సిద్ధంగా ఉంటామని అన్నారు. సేవా కార్యక్రమాలు నిర్వహించే సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థకు సహకారం అందిండం ద్వారా తాము సేవలో భాగం అవుతున్నామని, ఇది మానసిక సంతృప్తినిస్తుందని అన్నారు. అనంతరం రక్తదాతలను, చిన్నారుల కోసం సంస్థకు సహకారం అందిస్తున్న దాతలను ఘనంగా సత్కరించారు. ఈ వేడుకల్లో చిన్నారులు తమ ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ డి.నారాయణమూర్తి, డాక్టర్ లక్ష్మీదీప, సంస్థ ఉపాధ్యక్షురాలు పి.పావని, ప్రముఖ విద్యావేత్తలు భాగ్య, మమత, సామాజికవేత్త అనురాధ, సంస్థ బాధ్యులు పి.రవిచందర్, పి.ఉదయ్ భాస్కర్, ఆర్.కస్తూరి, పి.వంశీకిరీటి, సువర్ణకుమారి, ఏఆర్ కానిస్టేబుల్ క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కనకదుర్గ కాలనీ పార్కును మోడల్ పార్కుగా తీర్చిదిద్దుతాం.

**ఎంపీ డా. కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

కనకదుర్గ కాలనీలోని +జీవీజ పార్కు, కమ్యూనిటీ సెంటర్‌ను వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదివారం సందర్శించారు. పార్కులోని వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్, లైటింగ్, పచ్చదనం, మొక్కల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. పార్కుకు వచ్చిన వాకర్స్, స్థానికులతో మాట్లాడి అక్కడి సమస్యలు, వారి అవసరాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి గార్లు మాట్లాడుతూ,లి కనకదుర్గ కాలనీ పార్కును ఆధునిక సౌకర్యాలతో మోడల్ పార్కుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని +జీవీజ అధికారులకు సూచించారు. వర్షాకాలంలో వాకింగ్ ట్రాక్‌పై నీరు నిలిచిపోకుండా శాశ్వత పరిష్కారం చూపాలన్నారు.చిన్నారులకు ప్రత్యేక ఆకర్షణగా పిల్లలు ఆడుకునేందుకు పార్కులో ప్రత్యేక ఆటస్థలాన్ని ఏర్పాటు చేయాలని ఎంపీ, ఎమ్మెల్యే సూచించారు. చిన్నారుల వయసుకు అనుగుణంగా వివిధ ఆట పరికరాలను ఏర్పాటు చేసి, సురక్షితమైన వాతావరణం కల్పించాలని తెలిపారు. కుటుంబాలతో కలిసి పార్కుకు వచ్చేలా ఆహ్లాదకరమైన వాతావరణాన్ని రూపొందించాలని పేర్కొన్నారు.అలాగే వరంగల్ చారిత్రక నేపథ్యాన్ని ప్రతిబింబించేలా పార్కు గోడలపై కాకతీయ కళా వైభవం, చారిత్రక కట్టడాలు, సంస్కృతి ఉట్టిపడేలా ఆకర్షణీయమైన చిత్రాలు వేయించాలని సూచించారు. పార్కు అందాన్ని పెంచడంతో పాటు నగర చరిత్రను ప్రజలకు పరిచయం చేసేలా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు.వృద్ధులు, మహిళలు, యువతకు ఉపయోగపడేలా మెడిటేషన్ కోసం ప్రత్యేక హాల్ ఏర్పాటు చేయాలని, ఓపెన్ జిమ్ పరికరాలను మెరుగుపరచాలని తెలిపారు. సాయంత్రం వేళల్లో పార్కుకు వచ్చే వారికి ఇబ్బందులు లేకుండా లైటింగ్ వ్యవస్థను పటిష్టం చేయడంతో పాటు, పార్కు భద్రత కోసం సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటుపైనా దృష్టి సారించాలని అధికారులకు



తెలిపారు.పార్కు అభివృద్ధికి అవసరమైన నిధుల సమీకరణపై సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటామని, అవసరమైతే తమవంతు సహకారం అందిస్తామని ఎంపీ డా. కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. కనకదుర్గ కాలనీ ప్రజలకు మరింత మెరుగైన పచ్చదనం, ఆరోగ్యం, వినోద సౌకర్యాలు అందించడమే లక్ష్యంగా పార్కును సమగ్రంగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ గుజ్జుల వసంత, స్త్రషఎష అడిషనల్ కమిషనర్, మున్సిపల్ అధికారులు, స్థానిక వాకర్ అసోసియేషన్ సభ్యులు, రిటైర్ ఉద్యోగులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గోవిందరాజుల గుట్ట దేవాలయంలో.

**సుందరకాండ పారాయణంలో భాగంగా 28వ సర్గ నుండి 38వ సర్గ.**

**శ్రీరామదూతే హనుమంతుడు అని నమ్మి సంతసించిన సీతమ్మ తల్లి.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఆదివారం రోజున స్థానిక శ్రీ గోవింద రాజుల గుట్ట మూడవ రోజు సుందరకాండ పారాయణములో బాగంగా 28 సర్గ నుండి 38 వ సర్గ అవృతాలు ముగింపు జరిగాయి శ్రీ గట్టు. రంగాచార్య గా ప్రవచనములు సీతాదేవి అశోక వనములో దుఖిస్తూ రాక్షసుల సూటిపోటి మాటలు రావణ మూర్ఖుడు ఎం చేస్తాడో అని ప్రాణత్యాగం చేసుకుంటా అని అనుకున్న ప్రయత్నం చేయగ ఆమెకే శుభ శకుణములు కనిపించడం ఎడమ కన్ను, భుజం, తొడ ఆదరడం, ఆడవారికి శుభము అని రావణుడుని ఒక ముసలి లాక్కెల్లినట్టు, లంకా నగరంలో దగ్ధద చెడు శకునాలు రావడం, సీతమ్మకి కొంత ఊరట కలిగి శ్రీరామ చంద్రమూర్తి వచ్చి రావనున్ని వదించి నన్ను తీసుకెలతాడు అని నమ్మకం కలిగినది, అదే సమయంలో శుభ శకునము అని ఆంజనేయుడు పై వృక్షం నుండి దూకి సీతమ్మను పరిచయం చేసుకొని శ్రీరాముడి గుణ గణాలు వర్ణిస్తూ చెపుతుంటే నిజంగా రావణాసురుడు పంపిన దూత కాదు అని కొంత అనుమానం కొంత సంతోషపడినది వెంట తెచ్చిన అంగుల్యకాన్ని చూడగానే శ్రీరాముడిని చుసినంత ఆనందముతో వెంటనే ఆంజనేయుడుని ఆనందపరిచి క్షేమాలు అడిగి తన వద్దా ఉన్న చూడమనిని ఇచ్చి క్షేమంగా తిరిగి వెల్లి రండి అని లంకకి వచ్చి నా రామచంద్ర మూర్తి రావాలని ఆజ్ఞ ఇచ్చినది, ఇలా ఈ రోజు పరిపూర్ణ మైనది, అనంతరం తీర్థ ఘోష్టి తో పరిపూర్ణ మైనది, ఈ కార్యక్రమం లో రాష్ట సంప్రదాయ



కార్యదర్శి పుల్లఖండం ఉపేంద్ర స్వామి, తిరుణగరి చందర్ దాస్యం నారాయణ మూర్తి, రవి కుమార్, వరయోగుల. వేణుమాధవ్, అరుణ్ కుమార్,రూప రంగనాథ్, సతీష్ కుమార్, అరుంధతి తదితరులు పాల్గొని కార్యక్రమం సుసంపన్నము చేశారు.

# నీట్ పీజీ పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

నర్సంపేటలోని బిట్స్ కాలేజీలో ఆదివారం నిర్వహిస్తున్న నీట్ పీజీ--2026 పరీక్ష కేంద్రాన్ని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఐఏఎస్ పరిశీలించారు. పరీక్షల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లు, అభ్యర్థులకు కల్పించిన సౌకర్యాలను ఆమె పరిశీలించారు. పరీక్ష ప్రశాంతంగా, నిబంధనల ప్రకారం జరిగేలా అధికారులు చేపట్టిన చర్యలను కలెక్టర్ సమీక్షించారు.



# మిషనరీ చర్చి భూములను పరిరక్షించాలి.

**అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలని జదీజ హనుమకొండ కమిటీ డిమాండ్.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

హనుమకొండ మిషనరీ చర్చికి చెందిన భూములను పరిరక్షించాలని, వాటిలో ఎట్టి పరిస్థితుల్లోనూ అక్రమ నిర్మాణాలు చేపట్టకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సెంటినరీ బాప్టిస్ట్ చర్చి (జదీజ) హనుమకొండ కమిటీ బాధ్యులు డిమాండ్ చేశారు.ఈ మేరకు ఆదివారం చర్చి ప్రాంగణం నుంచి అశోక జంక్షన్ వరకు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. మిషనరీ చర్చి భూములను వ్యక్తిగత, ఆర్థిక ప్రయోజనాల కోసం వినియోగించరాదని నిరసనకారులు నినాదాలు చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కమిటీ బాధ్యులు మాట్లాడుతూ, ఏపీ హైకోర్టు పరిధిలో ఉన్న మిషనరీ చర్చి భూముల్లో ఎలాంటి అక్రమ నిర్మాణాలు చేపట్టరాదని స్పష్టం చేశారు. చర్చి భూములను ఆక్రమించి అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నారంటూ మండల శ్రీనివాస్ రెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మిషనరీలు, చర్చి సేవా కార్యక్రమాలకు సంబంధించిన భూములను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని పేర్కొన్నారు. చర్చి ఆస్తులపై ఎలాంటి అక్రమ కార్యకలాపాలు, ఆక్రమణలు లేదా నిర్మాణాలు జరగకుండా సంబంధిత అధికారులు తక్షణమే జోక్యం చేసుకుని చర్యలు తీసుకోవాలని కోరారు.చర్చి భూముల పరిరక్షణ కోసం అవసరమైతే తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని జదీజ హనుమకొండ కమిటీ బాధ్యులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జి.జె. నిరంజన్ బాబు, ప్రెసిడెంట్ టి. క్రిస్టాఫర్ రూబెన్, సెక్రటరీ జి. విజయ్ స్వరూప్, ఉపాధ్యక్షులు విద్యాకర్, టి. మోజెస్ క్రిస్టాఫర్, ట్రెజరర్ బి. విజయ్ కుమార్, జాయింట్ సెక్రటరీలు జె. దానియేలు, జాన్సన్ ప్రసాద్, మత విశ్వాసకులు బోద డిన్న, డా. పులి అనిల్ కుమార్, పాస్టర్ ఐజాక్ తదితరులు పాల్గొన్నారు.




# వరంగల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ యువజన విభాగం ఆధ్వర్యంలో.

**రక్తదాన శిబిరం.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ యువజన విభాగం ఆధ్వర్యంలో యాద రవి కుమార్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విభజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు సిరుపా అనిల్ వరంగల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు దుబ్బ శ్రీనివాస్ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ గాలపాటి శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో మొట్ట మొదటిసారిగా రాష్ట్ర యువజన విభాగం ఏర్పడ్డాక రక్తాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం ఎంతో శుభ పరిణామం ఆర్యవైశ్యులు అంటేనే సేవకు పరిమితం అన్నదానాలకు పరిమితం కాకుండా ప్రాణదానాలకు కూడా రక్తదానం చేయడం అది ఆర్యవైశ్య గొప్పతనం ఈ రోజు రక్తం ఇవ్వండి ప్రాణాన్ని రక్షించండి అన్ని దానాల కంటే అన్నదానం గొప్పది అన్నదానం కంటే అక్షరాలను గొప్పది అక్షరధాని కంటే రక్తదానం గొప్పది అన్నట్టుగా సుమారు 60 మంది యువకులు రక్తం ఇవ్వడం ఏర్పాటు చేయాలని కూడా వారు కోరారు జిల్లాలో అన్ని కార్యక్రమాలతో పాటు ఇలాంటి కార్యక్రమాలు చేయడం అంటే విచ్చేసి రక్తదానం ఇచ్చిన వాళ్ళందరూ కూడా సంతోషదాయకంగా కొనియాడారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సుద్దాల రమేష్ వేణు ,పనిష్ , కార్యదర్శులు సుమన్, వినయ్ ,శ్రీనివాస్ జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి అనంతుల వేణు కోశాధికారి శంకర్ గోపాల్ ఓలం , ఆర్యవైశ్య మహాసభ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గార్లపాటి నాగేంద్రబాబు, ఉపాధ్యక్షుడు ఓలశీ సదాశివుడు . సోమ అశోకు అల్లాడి వీర భద్రయ్య . మహిళా విభాగం కార్యదర్శి శ్రీలత కోశాధికారి రాజమణి యూత్ పట్టణ అధ్యక్షుడు యాదగ గణేష్ కోశాధికారి సోమ సాయి లతోపాటు మూర్తి పుల్లూరు రఘుబాబు రాజు, రెడ్ క్రాస్ ఇంచార్జి నేతాజీ రాజు వారితో పాటు 50 మంది పాల్గొనడం జరిగింది.




# 41వ డివిజన్లోని విశ్వనాథ కాలనీలో.

## వైభవంగా శ్రావణమాస బోనాల పండుగ వేడుకలు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

41 డివిజన్ విశ్వనాథ కాలనీలో శ్రావణమాసం మూడవ ఆదివారం సందర్భంగా గత 25 సంవత్సరాలు నుండి కాలనీవాసులందరూ గొర్రెపోతులతో బోనాలతో భజంతులతో పోవడం జరుగుతుంది అమ్మవారికి మొక్కులు ఒప్ప చెప్పి తెలంగాణ ప్రజలను కాలనీవాసులను చల్లగా చూడాలని అమ్మవారిని కాలనీవాసులందరూ వేడుకున్నారు ఈ కార్యక్రమంలో కాలనీల అధ్యక్షుడు వరంగల్ జిల్లా బిజెపి ఓబీసీ ప్రధాన కార్యదర్శి కర్నే రవీందర్ మంగపేట ఎమ్మార్వో తోట రవీందర్ కాలనీ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని భక్తిశ్రద్ధలతో మొక్కుకున్నారు.



# ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే దిశగా ప్రజా ప్రభుత్వం







రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన అజెండా

విద్యా, వైద్యం, రహదారి, నీటిపారుదల రంగాల అభివృద్ధికి భారీగా నిధులు

2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దేందుకు కృషి

చింతకాని, బోనకల్ మండలాల్లో రూ.131.61 కోట్లతో పలు అభివృద్ధి పనులు

శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేసిన డిప్యూటీ సీఎం

**ఖమ్మం (మధిర), నీలగిరి వార్త ప్రతినిధి ఆగస్టు -30:**

దశాబ్దాల పాటు పోరాడి సాధించుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తున్నదని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు.మధిర నియోజకవర్గంలోని చింతకాని, బోనకల్ మండలాల్లో ప్రజలకు అవసరమైన రహదారులు, అంతర్గత సీసీ రోడ్లు, డ్రైనేజీలు, విద్య, వ్యవసాయ రంగాలకు సంబంధించిన పలు అభివృద్ధి పనులకు ఆదివారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. చింతకాని మండలంలోని కొదుమూరు ఎస్సీ కాలనీలో రూ.66 లక్షలతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి, లచ్చగూడెంలో రూ.29 కోట్లతో నూతన ప్రభుత్వ నర్సింగ్ కళాశాల నిర్మాణానికి, రూ.1.75 కోట్లతో లచ్చగూడెం --నేరడ పీఆర్ రహదారి వరకు చింతకాని-- వందనం ఆర్అండ్బీ రహదారి నుంచి బీటీ రోడ్డు నిర్మాణానికి, రూ.7 కోట్లతో లచ్చగూడెం-- అనంతారం బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. చింతకాని గ్రామంలోని ఎస్సీ కాలనీలో రూ.44 లక్షలతో, నాగిలిగొండ ఎస్సీ కాలనీలో రూ.85 లక్షలతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి, నాగిలిగొండ నుంచి తూటికుంట్ల వరకు రూ.5.25 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు.బోనకల్ మండలంలోని నారాయణపురం ఎస్సీ కాలనీలో రూ.63 లక్షలతో అంతర్గత సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి, రూ.1 కోటితో ఎస్సీ కాలనీలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి, రాయన్నపేట ఎస్సీ కాలనీలో రూ.19 లక్షలతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. నారాయణపురంలో రూ.80.84 లక్షలతో నిర్మించిన 1,000 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన పీఏసీఎస్ గోదాంను, మోటమర్రిలో రూ.24.50 లక్షలతో నిర్మించిన 300 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన పీఏసీఎస్ గోదాంను డిప్యూటీ సీఎం ప్రారంభించారు.అదేవిధంగా కలకోట - రాపల్లి--గన్నవరం--ముసలిమడుగు--లక్ష్మీపురం రహదారిని రూ.57 కోట్లతో కిలోమీటర్ 0/0 నుంచి 20/0 వరకు వెడల్పు చేసి పటిష్టం చేసే పనులకు, బ్రాహ్మణపల్లి--గన్నవరం మీదుగా రాపల్లి వరకు ఉన్న పీడబ్ల్యూడీ రహదారిని రూ.26 కోట్లతో కిలోమీటర్ 0/0 నుంచి 8/0 వరకు వెడల్పు చేసి పటిష్టం చేసే పనులకు శంకుస్థాపనలు చేశారు. రాపల్లిలో రూ.20 లక్షలతో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు కూడా డిప్యూటీ సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ నేటి ప్రజా ప్రభుత్వ పాలనలో ప్రజా సంక్షేమం కోసం అనేకకార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. రాష్ట్రంలోని కోటి 6 లక్షల కుటుంబాలకు తెల్ల రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, 53 లక్షల కుటుంబాలకు గృహజ్యోతి పథకం క్రింద నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని చెప్పారు. మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని, ఆరోగ్యశ్రీ పరిధిని రూ.10 లక్షలకు పెంచామని తెలిపారు. ఇండ్లు లేని నిరుపేదలకు ఒక్కొక్క ఇంటికి రూ.5 లక్షల చొప్పున ఇప్పటి వరకు 7 లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తున్నామని అన్నారు. నిరుద్యోగ యువత కోసం తొలి ఏడాదిలో 70 వేలకు పైగా నియామక పత్రాలు పంపిణీ చేశామని, ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఖాళీలను భర్తీ చేసేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. రైతు భరోసా క్రింద రికార్డు సమయంలో రూ.9 వేల కోట్ల పెట్టుబడి సహాయాన్ని కేవలం 9 రోజుల్లో రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేశామని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెలా మొదటి తేదీనే జీతాలు చెల్లిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం పెట్టిన వేల కోట్ల రూపాయల పెండింగ్ బిల్లులను క్లియర్ చేస్తున్నామని అన్నారు.

**విద్యా వ్యవస్థ ప్రక్షాళనకు చర్యలు**

విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేస్తూ 100 ఇంటిగ్రేటెడ్ గురుకులాలను మంజూరు చేశామని డిప్యూటీ సీఎం తెలిపారు. ఒక్కో ఇంటిగ్రేటెడ్ గురుకులాన్ని రూ.200 కోట్ల నిధులతో 25 ఎకరాల విస్తీర్ణంలో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిస్తున్నామని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓసీ విద్యార్థులు చిన్ననాటి నుంచే ఒకే కుటుంబంలా కలిసి చదువుకునేలా ఈ పాఠశాలలను నిర్మిస్తున్నామని, తద్వారా సామాజిక మార్పుకు నాంది పలుకుతున్నామని తెలిపారు. తెలంగాణలో మరో 100 తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను మంజూరు చేశామని అన్నారు. గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులకు మెస్ చార్జీలను 40 శాతం, కాస్మొటిక్ చార్జీలను 200 శాతం పెంచామని తెలిపారు.

**రోడ్లు, నీటిపారుదల, వైద్య రంగాలకు భారీగా నిధులు**

రాష్ట్రంలోని రహదారి నెట్వర్క్ను బలోపేతం చేసేందుకు రూ.90 వేల కోట్లతో పలు ప్రణాళికలను అమలు చేస్తున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణ పనులకు మరో రూ.30 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని చెప్పారు. పెండింగ్లో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.
మహిళా సంఘాలకు ప్రతి సంవత్సరం రూ.20 వేల కోట్ల బ్యాంక్ లింకేజీ రుణాలను వడ్డీ లేకుండా అందిస్తున్నామని డిప్యూటీ సీఎం అన్నారు. వడ్డీ లేని రుణాల పరిమితి ని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు ప్రభుత్వం పెంచిందని తెలిపారు.2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేస్తామని,
అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన అజెండా అని, రైతులు, మహిళలు, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం పనిచేస్తోందని డిప్యూటీ సీఎం తెలిపారు.
ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్,సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గ ప్రసాద్, విద్యుత్ శాఖ సీఈ అశోక్, ఎస్ఈ శ్రీనివాస చారి, ఆర్అండ్బీ ఎస్ఈ యుగంధర్ రావు, పీఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, సీపీఓ శ్రీనివాస్, హౌజింగ్ పీడీ శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తాజుద్దీన్ కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ పార్లమెంటరీ నేత రవిచంద్ర

**నీలగిరి వార్త**

ఇటీవల మృతి చెందిన బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ విభాగం ఖమ్మం జిల్లా అధ్యక్షులు మహమ్మద్ తాజుద్దీన్ కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ పార్లమెంటరీ నేత, రాజ్యసభ సభ్యులు శ్రీ వద్దిరాజు రవిచంద్ర గారు ఆదివారం పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, తాజుద్దీన్ కుటుంబ పరిస్థితిని అడిగి తెలుసుకుని వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా తాజుద్దీన్ పార్టీ పట్ల ఎంతో నిబద్ధతతో పనిచేసిన చురుకైన నాయకుడు అని, ఖమ్మం నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాల్లో ఎంతో ఉత్సాహంగా పాల్గొనేవారని రవిచంద్ర గుర్తు చేసుకున్నారు. ఆయన మృతి పార్టీకి, మైనార్టీ సామాజిక వర్గానికి తీరని లోటని పేర్కొన్నారు. తాజుద్దీన్ కుటుంబ పరిస్థితిని మాజీ మంత్రి శ్రీ పువ్వాడ అజయ్ కుమార్ గారితో కలిసి పార్టీ పెద్దల దృష్టికి తీసుకెళ్లి, పార్టీ పరంగా అవసరమైన సహాయ సహకారాలు అందేలా తన వంతు కృషి చేస్తానని రవిచంద్ర భరోసా ఇచ్చారు. వారి కుటుంబానికి, పిల్లలకు ఎలాంటి అవసరం వచ్చినా తనను సంప్రదించాలని సూచిస్తూ, వారు ఏమాత్రం మనోధైర్యం కోల్పోవద్దని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, మాజీ కార్పొరేటర్ మక్బూల్, మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళి , సద్దాం, ఫిరోజ్, మహమ్మద్ రఫీ, షారుక్ అర్ఫత్, మునఫ్, బురహాన్, ఆసిఫ్, హిజార్ తదితరులు పాల్గొన్నారు.



## కార్యకర్తల సమస్యలపై కోనేరు కోనప్ప ప్రత్యేక చర్చ....

**నీలగిరి వార్త**

కొమురం భీమ్ అసిఫాబాద్ జిల్లా దహెగాం మండల కేంద్రంలో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని పలు సమస్యలు, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆయన విస్తృతంగా చర్చించారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకురావాలని కార్యకర్తలకు సూచించారు.పార్టీ బలోపేతం, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరంపై కూడా కోనప్ప కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాసం శ్రీనివాస్, మాజీ ఎంపీపీ కంభగౌని సులోచన--సంతోష్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## ఫుల్లుగా మందుకొట్టి నీట్ పీజీ పరీక్షకు వచ్చాడు!

తెలంగాణలో ప్రశాంతంగా ముగిసిన నీట్ పీజీ పరీక్ష

రంగారెడ్డి జిల్లాలోని ఓ పరీక్షా కేంద్రంలో వింత ఘటన

మద్యం సేవించి పరీక్ష హాల్కు వచ్చిన మహ్మద్ రిజ్వాన్ అనే విద్యార్థి

గుర్తించి బయటకు పంపిన సిబ్బంది, కేసు నమోదు చేసిన పోలీసులు

విద్యార్థికి బ్రీత్ అనలైజర్ టెస్ట్.. కొనసాగుతున్న విచారణ

తెలంగాణ వ్యాప్తంగా ఆదివారం జరిగిన నీట్ పీజీ 2026 ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 9:00 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు జరిగిన ఈ పరీక్షకు అభ్యర్థులు సకాలంలోనే కేంద్రాలకు చేరుకున్నారు. అయితే, రంగారెడ్డి జిల్లాలోని ఓ పరీక్షా కేంద్రంలో ఒక విద్యార్థి మద్యం సేవించి హల్చల్ చేయడం కలకలం రేపింది.వివరాల్లోకి వెళితే.. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం శేరిగూడలోని పరీక్షా కేంద్రంలో ఈ ఘటన చోటుచేసుకుంది. హైదరాబాద్కు చెందిన మహ్మద్ రిజ్వాన్ అనే విద్యార్థి సెక్యూరిటీ తనిఖీలను తప్పించుకుని



నేరుగా పరీక్ష హాల్లోకి ప్రవేశించాడు. లోపల అతని ప్రవర్తన అనుమానాస్పదంగా ఉండటం, అతని నుంచి మద్యం వాసన రావడంతో సిబ్బంది వెంటనే అప్రమత్తమయ్యారు.పరీక్ష రాసేందుకు అనర్హుడని నిర్ధారించుకున్న సిబ్బంది అతడిని హాల్ నుంచి బయటకు పంపించారు. అనంతరం పోలీసులకు సమాచారం అందించారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు రిజ్వాన్కు బ్రీత్ అనలైజర్ టెస్ట్ నిర్వహించగా, అతను మద్యం సేవించినట్లు నిర్ధారణ అయింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. మిగతా కేంద్రాల్లో పరీక్షలు ఎలాంటి అవాంతరాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో ముగిశాయి.

# 6న పురిమళ్ల పురస్కారాల పండుగ

- చిమ్మపూడి శ్రీరావుమూర్తికి 'భోగోజు సముద్రమ్మ-పురుషోత్తం స్మారక పురస్కారం

- అంతర్జాతీయ స్థాయి కథల, కవితల పోటీల విజేతలకు బహుమతి ప్రదానోత్సవం

- పురిమళ్ల ఫౌండేషన్ వ్యవస్థాపకులు పురిమళ్ల సునంద, భోగోజు ఉపేందర్రావు

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి ఆగస్టు 30:**

సెప్టెంబర్ 6న పురిమళ్ల ఫౌండేషన్ 8వ వార్షికోత్సవ పురస్కారాల పండుగ మహోత్సవం జరుగుతుందని పురిమళ్ల ఫౌండేషన్ వ్యవస్థాపకులు పురిమళ్ల సునంద, భోగోజు ఉపేందర్రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి ఏటా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని లబ్ధప్రతిష్టులైన కవులకు అందించే 'భోగోజు సముద్రమ్మ-పురుషోత్తం 'స్మారక పురస్కారాన్ని ఈ ఏడాది ప్రముఖ రచయిత, నంది అవార్డు గ్రహీత చిమ్మపూడి శ్రీరామమూర్తికి అందించనున్నట్లు వారు తెలిపారు. అలాగే అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన పురిమళ్ల శ్రీరాములు స్మారక కథల పోటీల విజేతలకు, పురిమళ్ల పద్మజ స్మారక కవితల పోటీల విజేతలకు నగదు పురస్కారాలు అందచేయనున్నట్లు తెలిపారు.




**కథా విజేతలు వీరే...**

కథలలో 5 వేల రూపాయల మొదటి బహుమతిని జగిత్యాలకు చెందిన ఎనుగంటి వేణుగోపాల్ రాసిన 'డౌన్ సిండ్రోమ్' కథ, 4 వేల ద్వితీయ బహుమతిని ఇల్లందుకు చెందిన రంగనాథ్ సుదర్శనం రాసిన 'పిల్లలూ, దేవుడూ చల్లనివారే' కథ, 3 వేల రూపాయల తృతీయ బహుమతిని ఖమ్మం నగరానికి చెందిన వేణు మరీదు రాసిన 'తాత-చంటి-ఓ మూడో మనిషి' కథ గెలుచుకున్నాయని తెలిపారు. ప్రోత్సాహక బహుమతులను ప.గో జిల్లా మాడిశెట్టి శ్రీనివాసరావు రాసిన 'ఏ వెలుగులకీ ప్రస్థానం' కథ,ఖమ్మం నగరానికి చెందిన కటుకోజ్వల రమేష్ రాసిన 'ఎక్కడమ్మా నీవు లేనిది' కథ, హైదరాబాద్కు చెందిన సింహ ప్రసాద్ రాసిన 'యుగలక్షణం' కథ, కోదాడకు చెందిన పుప్పాల కృష్ణమూర్తి రాసిన 'కన్నీటి వేకువ' కథ గెలుచుకున్నాయని తెలిపారు.

**కవితా విజేతలు వీరే....**

కవితలలో 4 వేల మొదటి బహుమతిని బెంగుళూరుకు చెందిన టిఎస్ తివారీ రాసిన'మూలగీతం' కవిత, 3వేల ద్వితీయ బహుమతిని హైదరాబాద్కు చెందిన పివి రమణ కుమార్ రాసిన 'సరిహద్దులల జ్వాల' కవిత, 2వేల తృతీయ బహుమతిని ఒంగోలుకు చెందిన శింగరాజు శ్రీనివాసరావు రాసిన 'తెరచాప' కవిత గెలుచుకున్నాయని తెలిపారు. ప్రోత్సాహక బహుమతులను హన్మకొండకు చెందిన బిల్లా మహేందర్ రాసిన 'కిటికీ తెరిచినప్పుడు' కవిత, ఖమ్మానికి చెందిన కటుకోజ్వల రమేష్ రాసిన 'డేటా ధూళిలో మనుషులు' కవిత, మహబూబాబాద్కు చెందిన దోమల యాకస్వామి రాసిన 'ఆకలి గబ్బిలం' కవిత, కర్నూలుకు చెందిన జె.స్వయంప్రభ రాసిన 'కాష్టం చేయకండి' కవిత, యానంకు చెందిన పెనుమాక రత్నాకర్ రాసిన 'ప్రాణం ఖరీదు' కవిత, జగిత్యాలకు చెందిన చిందం రమేష్ రాసిన 'చలికూడు' కవిత, కాకినాడకు చెందిన పొత్తూరి సీతారావురాజు రాసిన 'నేను మీలా రాలిపోలేను' కవిత, నిజామాబాద్కు చెందిన బి.కళాగోపాల్ రాసిన 'మహాతలం' కవిత ఎంపికైనట్లు తెలిపారు. కథలకు ప్రముఖ రచయిత శ్రీకంఠస్ఫూర్తి, కవితలకు డాక్టర్ టి.రంగస్వామి న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించినట్లు తెలిపారు. ఈ వార్షికోత్సవ కార్యక్రమానికి ప్రముఖ కవయిత్రి, మయూఖ, తరుణి పత్రికా సంపాదకురాలు కొండపల్లి నిహారిణీ, శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ ప్రొఫెసర్ బ్రహ్మానంద రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరు కానున్నట్లు తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని కవులు, రచయితలు, సాహిత్యాభిమానులు హాజరై పురస్కారాల ప్రదానోత్సవ సభను విజయవంతం చేయాలని వారు కోరారు.

# రాష్ట్రం లో తెలంగాణ రక్షణ సేన దూసుకెళ్తుంది





### టిఆర్ఎస్ ఎల్లారెడ్డి నియోజకవర్గ ఇంచార్జ్ ఎదురు గట్ల సంపత్ గౌడ్

### ఎన్నికలు ఎప్పుడు వచ్చిన టిఆర్ఎస్ గెలుపుకాయం

### వైద్యం, విద్య, ఉపాధి, వ్యవసాయం పేదలకు భారం కావద్దనే పాంచజన్య పథకాల హామీ

### హామీలు నెరవేర్చని ప్రభుత్వాలను గద్దె దించాలి

### సదాశివనగర్ మండల కేంద్రం లో టిఆర్ఎస్ లో భారీగా చేరికలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

తెలంగాణ రాష్ట్రంలో, ఎల్లారెడ్డి నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీ దూసుకెళ్తుందని ఎల్లారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జ్ ఎదురు గట్ల సంపత్ గౌడ్ అన్నారు. ఆదివారం సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి, అమర్ల బండ, తుక్కోజి వాడి గ్రామాలకు చెందిన 50 మంది కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల, బీజేపీ పార్టీ లకు రాజీనామా చేసి ఎల్లారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జ్ ఎదురుగట్ల సంపత్ గౌడ్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎల్లారెడ్డి నియోజకవర్గం ఇంచార్జ్ ఎదురుగట్ల సంపత్ గౌడ్ మాట్లాడుతూ సామాజిక న్యాయం, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి, పేదల సంక్షేమమే టిఆర్ఎస్ పార్టీ లక్ష్యమన్నారు. ప్రతి ఒక్కరికి ఉచిత వైద్యం, ఉచిత విద్య అందించాలనే లక్ష్యంతో తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవితక్క కంకణం కట్టుకున్నారన్నారు. యువతకు ఉపాధి కల్పించేందుకు ఉపాధి పథకం , రైతుల అభివృద్ధి గేయంగా వ్యవసాయ పథకం, సామాజిక న్యాయమే లక్ష్యంగా సమాజంలోని సబ్బండ వర్గాలకు న్యాయం చేయాలని కవితక్క కంకణం కట్టుకున్నారన్నారు. పాంచజన్య పథకాలతో టి ఆర్ ఎస్ ముందుకెళుతుందన్నారు. సదాశివ నగర్ మండల కేంద్రంలో పార్టీని ముందుకు తీసుకెళ్తున్న మండల అధ్యక్షుడు సాయ గౌడ్ ని ఈ సందర్భంగా అభినందించారు.పార్టీ లో చేరికలు సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామానికి చెందిన ఉప్పల్ వాయి సంధ్య, తండా స్వామి, చాకలి స్వామి, చాకలి సౌందర్య, చాకలి రాజవ్వ, దంగు వెంకటి, అస లింగం, మధు, రమేష్, రాజు, అమర్ల బండ కు చెందిన వార్డు మెంబర్ గుండెల్లి జీవిత, పరిధిపేట గోదావరి, పరిధిపేట రావణ్, గుండెల్లి సాయి కుమార్,తుక్కోజీ వాడి గ్రామానికి చెందిన జెర్రి పోతుల రాజవ్వ, రజిత, లత, మ్యాదరి భాస్కర్, జర్రి పోతుల లింగం, రాజయ్య, జెర్రి పోతుల గంగా సాయిలు, కద్దాల నవీన్, గైని చింటూ లు పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షుడు సాయ గౌడ్, సోషల్ మీడియా ఇంచార్జి మోసర్ల శ్రీకాంత్ రెడ్డి, చాకలి లింగం, సాయిలు, రాజయ్య, కద్దాలా నవీన్, గ్రామ అధ్యక్షుడు కద్దాలా రాజు,అరగొండ రవి, పాల్గొన్నారు.

# బీజేపీ రాష్ట్ర సాంస్కృతిక విభాగ కో కన్వీనర్ గా ప్రీతి జైన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు ఆదేశాల మేరకు బీజేపీ రాష్ట్ర సాంస్కృతిక విభాగ కన్వీనర్ రాజమౌళి గౌడ్ సాంస్కృతిక విభాగం (కల్చరల్ సెల్) రాష్ట్ర కమిటీ నీ ప్రకటించడం జరిగింది. ఇందులో కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన 44 వ వార్డు కౌన్సిలర్ ప్రీతి జైన్ రాష్ట్ర కో కన్వీనర్ గా నియమితులు కావడం జరిగింది. ఈ సందర్భంగా ప్రీతి జైన్ మాట్లాడుతూ తనను రాష్ట్ర కో కన్వీనర్ గా నియమించడానికి తన పై నమ్మకం ఉంచిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి కి, జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు కి ధన్యవాదాలు తెలియజేస్తూ, బీజేపీ పటిష్టతకు తన వంతు కృషి చేస్తానని, భారతీయ సంస్కృతి సంప్రదాయాలు నేటి తరానికి అర్థం అయ్యేలా వివరించడంలో పార్టీ పెద్దలతో కలిసి పని చేస్తానని అన్నారు.



భారతీయ జనతా పార్టీ తెలంగాణ | BHARATIYA JANATA PARTY TELANGANA

Dr. Shyam Prasad Mukherjee Bhavan, Opp. Exhibition Grounds, Nampally, Hyderabad - 500 001.
Office: 040-24653535, 24653311, Fax: 040-24653929 :: e-mail: bjptsonline@gmail.com

August 29, 2026

PRESS RELEASE

BJP STATE CULTURAL CELL

As per the instructions of BJP State President Sri N.Ramchander Rao, the following have been appointed as the State Cultural Cell Co-convenors and State Cultural Cell Members:

State Co-Convenors:
1. Sri Enubolu Srinivas Raj (Bhagyanagar District)
2. Sri J.L. Srinivas (Khammam District)
3. Sri Anumula Ranjith Prakash (Golconda District)
4. Smt. G. Preethi Jain (Kamareddy District)

State Cultural Cell Members:
1. Sri Kolluri Yoganand (Warangal District)
2. Sri Siddoju Madhava Chary (Rangareddy District)
3. Smt. Bonala Kiranmayee (Medchal-Malkajgiri District)
4. Dr. Challagali Venkat Raju (Medchal-Malkajgiri District)
5. Sri Chintapalli Krishna Rao (Nalgonda District)
6. Sri Sriramulu Murali Manohar (Hanmakonda District)
7. Sri Gundeti Ramesh (Karimnagar District)
8. Sri Oddiraju Shyamsunder Rao (Bhagyanagar District)
9. Sri Kothakapu Madhava Reddy (Wanaparthi District)
10. Smt. Vedula Swathi (Medchal-Malkajgiri District)

(Nagapuri Rajamouli Goud)
State Convenor
BJP State Cultural Cell




# కామారెడ్డి పట్టణ కాంగ్రెస్ పార్టీ వార్డు కమిటీల నియామకం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి పట్టణ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు, కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లే లక్ష్యంతో పట్టణంలోని 10, 12, 35వ వార్డులకు నూతన కాంగ్రెస్ పార్టీ కమిటీలను ఏర్పాటు చేశారు. దేవునిపల్లిలోని మున్నూరు కాపు సంఘం భవన్‌లో గూడెం శ్రీనివాస్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఐరేనీ సందీప్ కామారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు రాజా గౌడ్ ,ఆధ్వర్యంలో వార్డు నాయకులతో సమావేశం అనంతరం కమిటీల ఎన్నిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన వార్డు కమిటీలను ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ప్రకటించారు.

**10వ వార్డు కాంగ్రెస్ కమిటీ**

10వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఉరుదొండ ప్రవీణ్ నియమితులయ్యారు. ఉపాధ్యక్షులుగా మరకంటి స్వామి, నీలం రవి, కార్యదర్శిగా లద్దూరి నాగార్జున, కోశాధికారిగా ఆరిఫ్ నియమితులయ్యారు. సలహాదారులుగా చెట్కూరి గంగారం, ఉరుదొండ నరేష్, లద్దూరి లక్ష్మీపతి యాదవ్, రాజయ్య, ఎజాజ్, నాగళ్ల రాజయ్య, సాకలి నవీన్ లను నియమించారు.

**12వ వార్డు కాంగ్రెస్ కమిటీ**

12వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ధర్పల్లి మధుసూదన్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా పార్థసారథి, కార్యదర్శిగా నీలం వెంకటి, కోశాధికారిగా గోలి సుధాకర్, సలహాదారుగా ఉరుదొండ నరసింహులు నియమితులయ్యారు.

**35వ వార్డు కాంగ్రెస్ కమిటీ**

35వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా చంద్రకాంతరావు, ఉపాధ్యక్షులుగా రసూల్, జోసెఫ్, జనరల్ సెక్రటరీగా ముజ్జు, యూత్ ప్రెసిడెంట్‌గా నరేందర్, సలహాదారుగా సతీష్ రెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ ఇలియాస్ మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని, ప్రతి వార్డులో ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని నూతన కమిటీ సభ్యులకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర యువజన నాయకులు మహమ్మద్ ఇలియాస్, కామారెడ్డి పిపిసిఎస్ చైర్మన్ గూడెం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఐరేనీ సందీప్ కుమార్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పండ్ల రాజు, గంప ప్రసాద్, నౌసిలాల్ నాయక్, కామారెడ్డి మండల అధ్యక్షులు రాజా గౌడ్, ఇప్పా శ్రీనివాస్, దేవునిపల్లి మాజీ సర్పంచ్ నిట్టు వెంకట్రావు, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుడుగుల శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ ఉరుదొండ నరేష్, మాజీ ఎంపీపీ లక్ష్మీపతి యాదవ్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు రెడ్డి నాయక్, వార్డు ఇన్‌చార్జులు చిట్టెడి మధుసూదన్, గంగారం, నీలం కళావతి తదితరులు పాల్గొన్నారు.నూతనంగా నియమితులైన వార్డు కమిటీ అధ్యక్షులు, నాయకులు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా పనిచేస్తామని తెలిపారు.








# నేడు వినాయక నవరాత్రి ఉత్సవాలపై సమన్వయ సమావేశం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో, సజావుగా నిర్వహించేందుకు జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లాలోని గణేష్ మండలి నిర్వాహకులతో సమన్వయ సమావేశం నిర్వహించనున్నారు.తేది: 31.08.2026, సాయంత్రం 3:00 గంటలకువేదిక: కళాభారతి ఆడిటోరియం, కామారెడ్డిఈ సమావేశంలో గణేష్ ఉత్సవాల నిర్వహణకు సంబంధించి పోలీస్ శాఖ సూచనలు, భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, శాంతిభద్రతలు, నిమజ్జనం ఏర్పాట్లు తదితర ముఖ్యమైన అంశాలపై గణేష్ మండలి నిర్వాహకులతో సమన్వయం చేయనున్నారు.కావున కామారెడ్డి జిల్లాలోని అన్ని గణేష్ మండలి నిర్వాహకులు సమావేశానికి తప్పక హాజరై, ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖకు సహకరించాలని జిల్లా పోలీస్ శాఖ కోరుతోంది.అందరి సహకారంతో.. భక్తిశ్రద్ధలతో.. ప్రశాంతంగా వినాయక నవరాత్రి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహిద్దాం అని పేర్కొన్నారు.




# జర్నలిస్టులు బస్ పాస్ ను విధిగా కండక్టర్ కి చూపించాలి

### ఆర్టీసీ డిపో మేనేజర్ దినేష్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే జర్నలిస్టులు ప్రభుత్వం జారీ చేసిన జర్నలిస్ట్ (అక్రిడిటేషన్) బస్ పాస్‌ను విధిగా కండక్టర్‌కు చూపించాలని కామారెడ్డి ఆర్టీసీ డిపో మేనేజర్ దినేష్ సూచించారు. ఇటీవల ఓ వ్యక్తి గతంలో ప్రముఖ జర్నలిస్టుకు జారీ చేసిన బస్సు పాస్‌పై తేదీని మార్చి, తన పాస్‌గా చూపిస్తూ కామారెడ్డి నుంచి నిజాంసాగర్ వరకు ప్రయాణించిన ఘటన తమ దృష్టికి వచ్చిందన్నారు. ఈ విషయాన్ని గమనించిన కండక్టర్ సదరు వ్యక్తిని ప్రశ్నించగా, సరైన బస్సు పాస్ లేదని గుర్తించి టికెట్‌కు సంబంధించిన నగదును వసూలు చేసినట్లు తెలిపారు. ఇలాంటి ఘటనల వల్ల ఆర్టీసీకి ఆదాయ నష్టం జరిగే అవకాశం ఉందన్నారు. జర్నలిస్టుల బస్ పాస్‌ల దుర్వినియోగాన్ని నివారించేందుకు, బస్సులో ప్రయాణించే సమయంలో ప్రతి జర్నలిస్టు తమకు ప్రభుత్వం జారీ చేసిన చెల్లుబాటు అయ్యే బస్సు పాస్‌ను కండక్టర్‌కు తప్పనిసరిగా చూపించాలని డిపో మేనేజర్ దినేష్ సూచించారు. ఆర్టీసీ సిబ్బందికి సహకరించి పాస్‌లను సక్రమంగా వినియోగించాలని ఆయన జర్నలిస్టులను కోరారు.




# వివాహ శుభకార్యాలు, గృహప్రవేశం,

### పదవీ విరమణ కార్యక్రమాల్లో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి







**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి పట్టణ కేంద్రంలో నిర్వహించిన పలు వివాహ శుభకార్యాలు, గృహప్రవేశం, పదవీ విరమణ కార్యక్రమాల్లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, వారు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో నిండిన జీవితం గడపాలని ఆకాంక్షించారు. అలాగే వధూవరుల కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా మాట్లాడి శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని నూతన గృహ యజమానులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆ కుటుంబంలో సుఖశాంతులు, ఆనందం, ఐశ్వర్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొని పదవీ విరమణ పొందిన వారికి అభినందనలు తెలియజేసి, వారు తమ తదుపరి జీవితాన్ని ఆనందంగా, ఆరోగ్యంగా గడపాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమాల్లో డీసీసీ జనరల్ సెక్రటరీ నిమ్మ విజయకుమార్, జూలూరి సుధాకర్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు పంపరి శ్రీనివాస్, ఆబిద్, నిరంజన్, పండు శ్రీకాంత్, శశి, రాహుల్, ఆకాష్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# చిన్న ప్లాట్.. భారీ భవనం.. నిబంధనలకు తూట్లు!

## దేవేందర్ నగర్‌లో విచ్చలవిడిగా నిర్మాణాలు.. పట్టణ ప్రణాళికకు తూట్లు..! నిబంధనల అమలుపై స్థానికుల ఆందోళన.. సమగ్ర తనిఖీలకు డిమాండ్

**కుత్బుల్లాపూర్ నీలగిరి వార్త ప్రతినిధి టి రమేష్ :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారం సర్కిల్, మమతాదేవిపురం డివిజన్-277 పరిధిలోని దేవేందర్ నగర్‌లో వేగంగా పెరుగుతున్న బహుళ అంతస్తుల నిర్మాణాలు స్థానికంగా చర్చనీయాంశంగా మారుతున్నాయి. చిన్న విస్తీర్ణం ఉన్న ప్లాట్లలో భారీ భవనాలు నిర్మిస్తుండటంతో పట్టణ ప్రణాళిక నిబంధనల అమలుపై స్థానికులు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. నిర్మాణ అనుమతులు, భవన భద్రత, పట్టణ ప్రణాళిక నిబంధనల అమలుపై అధికారులు సమగ్రంగా పరిశీలించాలని వారు కోరుతున్నారు.

### చిన్న ప్లాట్లు.. భారీ భవనాలు

దేవేందర్ నగర్, రవి నారాయణరెడ్డి నగర్, ఫేజ్-1, ఫేజ్-2, నరసింహ బస్తీ, పోచమ్మ బస్తీ ప్రాంతాల్లో 60 నుంచి 80 గజాల ప్లాట్లలోనూ భారీ అంతస్తుల భవనాలు నిర్మిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. అనుమతించిన అంతస్తుల కంటే అధికంగా నిర్మాణాలు జరుగుతున్నాయా అనే అంశంపై అధికారులు ప్రత్యేకంగా పరిశీలించాలని వారు కోరుతున్నారు.

### సెట్‌బ్యాక్‌లు లేకుండా నిర్మాణాలా..?

పట్టణ ప్రణాళిక నిబంధనల ప్రకారం ప్రతి భవనానికి చుట్టూ నిర్దిష్ట ఖాళీ స్థలం (సెట్‌బ్యాక్) ఉండాలి. అయితే కొన్ని నిర్మాణాల్లో ఆ నిబంధనలు పాటించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీనివల్ల గాలి, వెలుతురు రాకపోవడంతో పాటు భవిష్యత్‌లో రక్షణ చర్యలకు కూడా ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని వారు చెబుతున్నారు.

భారీ అంతస్తుల భవనాల్లో నివసించే కుటుంబాల సంఖ్య పెరుగుతున్నప్పటికీ పార్కింగ్ సౌకర్యాలు లేకపోవడంతో వాహనాలను రోడ్లపైనే నిలిపివేస్తున్నారని స్థానికులు పేర్కొంటున్నారు.

### భూగర్భ జలాలపై ఒత్తిడి

చిన్న స్థలాల్లో ఎక్కువ కుటుంబాలు నివసించేలా బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపట్టడం వల్ల నీటి అవసరం పెరుగుతోందని స్థానికులు చెబుతున్నారు. ఫలితంగా కొత్త బోర్లు తవ్వడం, భూగర్భ జలాలపై ఆధారపడటం పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని ఆరోపణ

అధిక జనసాంద్రత కారణంగా మురుగునీటి పరిమాణం పెరిగి, పాట్ డ్రైనేజీ వ్యవస్థపై మించిపోతుందని స్థానికులు చెబుతున్నారు. వార్డుల్లో డ్రైనేజీ పొంగిపొర్లడం, దుర్వాసన, దోమల సమస్యలు ఎదురవుతున్నాయని ఆరోపిస్తున్నారు. నిర్మాణాల మధ్య తగినంత ఖాళీ లేకపోవడం, ఇరుకైన రహదారులు ఉండటం వల్ల అత్యవసర పరిస్థితుల్లో అగ్నిమాపక వాహనాలు లేదా అంబులెన్సులు వెళ్లడం కష్టమవుతుందని పేర్కొంటున్నారు.

భవన నిర్మాణ నిబంధనలను కచ్చితంగా అమలు చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని వారు కోరుతున్నారు.

### నిబంధనల ఉల్లంఘనపై చర్యలు తీసుకోవాలి

అనుమతులకు సంబంధించి స్పష్టత లేకుండా లేదా నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్నట్లయితే వాటిపై అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. దేవేందర్ నగర్‌లోని అన్ని బహుళ అంతస్తుల భవనాలపై ప్రత్యేక సర్వే నిర్వహించాలని, అనుమతులు, సెట్‌బ్యాక్‌లు, పార్కింగ్, రహదారి వెడల్పు, నీటి సరఫరా వంటి అంశాలను పరిశీలించాలని కోరుతున్నారు.






### డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది

అధిక జనసాంద్రత కారణంగా మురుగునీటి పరిమాణం పెరిగి, పాట్ డ్రైనేజీ వ్యవస్థ సామర్థ్యాన్ని మించిపోతుందని స్థానికులు చెబుతున్నారు. వార్డుల్లో డ్రైనేజీ పొంగిపొర్లడం, దుర్వాసన, దోమల సమస్యలు ఎక్కువవుతున్నాయని పేర్కొంటున్నారు. నిర్మాణాల మధ్య తగినంత ఖాళీ లేకపోవడం, ఇరుకైన రహదారులు ఉండటం వల్ల అత్యవసర పరిస్థితుల్లో అగ్నిమాపక వాహనాలు లేదా అంబులెన్సులు వెళ్లడం కష్టమవుతోందని అంటున్నారు.

నిర్మాణాల మధ్య తగినంత ఖాళీ లేకపోవడం, ఇరుకైన రహదారులు ఉండటం వల్ల అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### నోటీసులతో పరిమితమా.. చర్యలు.. శూన్యం?

స్థానికుల కథనం ప్రకారం, ఫిర్యాదులు వచ్చినప్పుడు అధికారులు నోటీసులు జారీ చేస్తున్నప్పటికీ, వాటి తర్వాత నిర్మాణాలపై పూర్తిస్థాయి చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు కొనసాగుతున్నట్లయితే వాటిని నిలిపివేయడంతో పాటు



బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

దేవేందర్ నగర్‌లో జరుగుతున్న నిర్మాణాలపై జీహెచ్ఎంసీ, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ శాఖల ఉన్నతాధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించి వాస్తవ పరిస్థితులను వెల్లడించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. నిర్మాణాలు నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా లేదా అనే అంశంపై పారదర్శక విచారణ జరిపి, అనుమతుల మేరకు నిర్మాణాలు చేపట్టని పక్షంలో తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఘనంగా పెండ్యాల వెంకట కృష్ణారావు విగ్రహావిష్కరణ





-- ప్రజాసేవలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**



కొవ్వూరు గామన్ బ్రిడ్జి కూడలి వద్ద మరియు కొవ్వూరు మండలం దొమ్మేరు గ్రామంలో పెండ్యాల వెంకట కృష్ణారావు (కృష్ణబాబు )విగ్రహాల ఆవిష్కరణ మహోత్సవం ఆదివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏపీ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, మంత్రి కందులు దుర్గేష్, పెండ్యాల అచ్యుత రామయ్య (అచ్చి బాబు) తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సీనియర్ నేత, ఎమ్మెల్సీ కేవీపీ రామచంద్రరావుతో పాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, కుటుంబ సభ్యులు, అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చిరు కొవ్వూరు కామన్ బ్రిడ్జి వద్ద విగ్రహానికి ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆవిష్కరించారు. దొమ్మేరు విగ్రహని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆవిష్కరించారు. నాయకులు పూలదండలు వేసి ఘన నివాళు లర్పించారు. విగ్రహాల ఆవిష్కరణ అనంతరం జరిగిన సంస్మరణ సభలో ప్రముఖులు కృష్ణబాబు రాజకీయ ప్రస్థానాన్ని, ప్రజల కోసం ఆయన చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఏపీ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, కృష్ణబాబు ప్రజా జీవితంలో చూపిన తెగువ, పట్టుదల అందరికీ ఆదర్శప్రాయమని కొనియాడారు. పార్టీలకతీతంగా ప్రజల హృదయాల్లో ఆయన స్థానం సంపాదించుకున్నారని, సమాజం పట్ల ఆయనకు ఉన్న బాధ్యత భావం ఎంతో గొప్పదని తెలిపారు. డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు మాట్లాడుతూ, కృష్ణబాబుతో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ, ఆయన ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేశారని పేర్కొన్నారు. ఆయన ఆశయాలు భవిష్యత్ తరాలకు ఎప్పటికీ మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు. ఎమ్మెల్సీ కేవీపీ రామచంద్రరావు మాట్లాడుతూ, కృష్ణబాబు రాజకీయ చరిత్ర నిస్వార్థ సేవకు నిదర్శనమని తెలిపారు. కష్టకాలంలోనూ ప్రజలకు వెన్నుదన్నుగా నిలిచే నాయకుడిగా ఆయన చేసిన సేవలు చిరకాలం గుర్తుండిపోతాయని ఉద్ఘాటించారు. అనంతరం కాకర్ల సత్యేంద్ర ఆధ్వర్యంలో రూపొందించిన జమీందారు నుండి జనం మనిషిగా దగ్గర ప్రజానేత జీవిత ప్రస్తావనం ఆయన చరిత్ర పుస్తకాన్ని స్వీకరి అన్న పాత్రుడు డిప్యూటీ స్పీకర్ రఘురాం కృష్ణరాజు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు ముప్పిడి వెంకటేశ్వరరావు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఆరిమిల్లి రాధాకృష్ణ, కామినేని శ్రీనివాస్, బత్తుల బలరామకృష్ణ చింతమనేని ప్రభాకర్ నల్లమిల్లి రాధాకృష్ణారెడ్డి ఎమ్మెల్సీ షరీఫ్ నాయకులు రాజీవ్ కృష్ణ నన్నపనేని రాజకుమారి, పీతల సుజాత, దగ్గుబాటి వెంకటేశ్వరరావు, బొడ్డు వెంకటరమణ చౌదరి కంఠ మణి రామకృష్ణ జొన్నలగడ్డ సుబ్బారాయ చౌదరి మదిపట్ల శివరామకృష్ణ నాదెళ్ల శ్రీరామ్ సురపనేని చిన్ని టీవీ రామారావు పిక్కి నాగేంద్ర అల్లూరి ఇంద్ర కుమార్ అల్లూరు విక్రమాదిత్య తదితర ప్రముఖులు పాల్గొని కృష్ణబాబు సేవలను స్మరించుకున్నారు. కృష్ణబాబు ఆశయాలు, ఆయన చూపిన బాట ప్రజల హృదయాల్లో ఎప్పటికీ నిలిచిపోతాయని వక్తలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో ఆయన అభిమానులు ప్రజలు హాజరయ్యారు.




# గ్రామం గర్వించిన ప్రజా నాయకుడు ఇక లేరు...

## ప్రజల కోసం జీవితాన్ని అంకితం చేసిన దోటి సత్తయ్య మరణం తీరని లోటు

ప్రజల కోసం పోరాడిన నాయకుడు.. సమాజాన్ని చైతన్యపరిచిన ఉద్యమకారుడు...సామాజిక సేవలో ముందుండిన వ్యక్తి.. గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించిన ప్రజా మనిషి --- దోటి సత్తయ్య ఇక లేరు. ఆయన మరణం కుటుంబానికే కాదు.. ఆయనను అభిమానించిన ప్రజలకు, గ్రామానికి తీరని లోటుగా మిగిలింది. దోటి సత్తయ్య గారు నరసింహ, కనకమ్మ దంపతులకు జన్మించిన రెండో సంతానం. చిన్ననాటి నుంచే చురుకుదనం, సామాజిక స్పృహ కలిగిన ఆయన పదో తరగతి వరకు విద్యాభ్యాసం కొనసాగించారు. విద్యార్థి దశ నుంచే సమాజం పట్ల బాధ్యత, ప్రజల సమస్యల పట్ల స్పందించే స్వభావం ఆయనలో కనిపించేది.

### యువకుడి దశలోనే ఉద్యమ బాట

యువకుడిగా ఉన్న సమయంలో ఢీ× (డెమోక్రటిక్ యూత్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా)లో కీలక పాత్ర పోషించిన సత్తయ్య, యువతను ఒక్కతాటిపైకి తీసుకురావడంలో, సామాజిక సమస్యలపై వారిలో అవగాహన కల్పించడంలో కృషి చేశారు. యువత కేవలం తమ భవిష్యత్తు గురించి మాత్రమే కాకుండా సమాజం గురించి కూడా ఆలోచించాలనే ఆలోచనను ఆయన ముందుకు తీసుకెళ్లారు.

### ప్రజానాట్యమండలి ద్వారా చైతన్య గళం

సమాజాన్ని చైతన్యపరచడానికి కళలను ఒక ఆయుధంగా ఉపయోగించుకోవడంలో సత్తయ్య ప్రత్యేకతను చాటుకున్నారు. గ్రామంలో ప్రజానాట్యమండలి సమావేశాలను ఏర్పాటు చేసి, గోసి, గొంగడి ధరించి, పాటలు పాడుతూ, డప్పు దరువులతో ప్రజల్లో చైతన్యాన్ని నింపారు. ఆయన ప్రదర్శనలు కేవలం వినోదం కోసం కాదు. ప్రజలను ఆలోచింపజేయడం, సామాజిక సమస్యలపై ప్రశ్నించేలా చేయడం, హక్కుల పట్ల అవగాహన కల్పించడం ఆయన లక్ష్యంగా ఉండేది. పాటను, కళను ప్రజల గొంతుకగా మార్చిన వ్యక్తిగా ఆయన గ్రామ ప్రజల జ్ఞాపకాల్లో నిలిచిపోయారు.

### రాజకీయాల్లోనూ ప్రజల పక్షమే

తన రాజకీయ జీవితంలో సీపీఎం పార్టీ గ్రామ కార్యదర్శిగా (1990 లో) బాధ్యతలు నిర్వహిస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎనలేని కృషి చేశారు. పదవిని ఒక హోదాగా కాకుండా ప్రజలకు సేవ చేసే బాధ్యతగా భావించారు. గ్రామంలో పేదలు, బలహీన వర్గాలు, సమస్యల్లో ఉన్న ప్రజల తరఫున నిలబడుతూ వారి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో ముందుండేవారు. ప్రజల పక్షాన నిలబడటం, అన్యాయాన్ని ప్రశ్నించడం ఆయన రాజకీయ జీవితానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చాయి.

### ముదిరాజ్ సంఘం స్థాపనలో కీలక పాత్ర

సామాజికంగా కూడా సత్తయ్య తనదైన ముద్ర వేశారు. గ్రామ ముదిరాజ్ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టి సంఘటిత శక్తి ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేశారు. సమాజంలోని ప్రజలు ఐక్యంగా ఉండాలని, తమ హక్కులు మరియు సమస్యల కోసం కలిసికట్టుగా ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. సంఘాన్ని నిర్మించడంలో, ప్రజలను ఏకం చేయడంలో ఆయన పోషించిన పాత్ర చిరస్మరణీయం.

### ఒక మనిషి కాదు...ఒక ఉద్యమ స్ఫూర్తి

దోటి సత్తయ్య జీవితం చూస్తే అది కేవలం ఒక వ్యక్తి జీవితం కాదు...ప్రజల కోసం ఆలోచించిన ఒక ఉద్యమ స్ఫూర్తి. యువతలో చైతన్యం తీసుకురావడం నుంచి ప్రజానాట్యమండలి ద్వారా సామాజిక సందేశాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం వరకు.. రాజకీయంగా ప్రజల పక్షాన నిలబడటం నుంచి ముదిరాజ్ సంఘాన్ని నిర్మించడం వరకు.. ఆయన అడుగులు సమాజం చుట్టూనే సాగాయి. ఆయన మరణంతో గ్రామం ఒక నాయకుడిని మాత్రమే కాదు.. ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించిన ఒక ప్రజా మనిషిని కోల్పోయింది.

### స్ఫూర్తిగా మిగిలిన సత్తయ్య

మనిషి జీవితం ఎంత కాలం జీవించాడన్నది కాదు... ఎంతమంది జీవితాల్లో తన ముద్ర వేశాడన్నదే ముఖ్యం. ఆ కోణంలో చూస్తే దోటి సత్తయ్య జీవితం ఎంతో విలువైనది. ఆయన నడిచిన దారులు, ప్రజల కోసం చేసిన పోరాటాలు, చైతన్య కార్యక్రమాలు, సంఘ నిర్మాణంలో చేసిన కృషి భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయి. దోటి సత్తయ్య భౌతికంగా మన మధ్య లేకపోయినా...ప్రజల కోసం ఆయన చేసిన కృషి, ఆయన ఆలోచనలు, ఆయన పోరాట స్ఫూర్తి మాత్రం చిరస్థాయిగా నిలిచిపోతాయి. ప్రజా నాయకుడిగా... ఉద్యమకారుడిగా...సామాజిక కార్యకర్తగా...ప్రజల మనిషిగా దోటి సత్తయ్యకు ఇదే ఘన నివాళి. "మనిషి మరణిస్తాడు...కానీ ప్రజల కోసం చేసిన పోరాటం ఎప్పటికీ మరణించదు."

Source: గ్రామంలోని వివిధ రాజకీయ నాయకులు జర్నలిస్టులు మరియు గ్రామ పెద్దలు

# ‘సీక్రెట్ సోల్జర్’ థియేటర్లలో చూడాల్సిన అద్భుతమైన స్పై థ్రిల్లర్: దర్శకుడు శైలేష్ కొలను



తెలుగు సినీ పరిశ్రమలో విభిన్న కథాంశాలతో వస్తున్న చిత్రాలకు ప్రేక్షకులు ఎప్పుడూ బ్రహ్మరథం పడుతుంటారు. తాజాగా అలాంటి ఒక వినూత్న ప్రయత్నంతోనే వస్తున్న సరికొత్త స్పై డ్రామా ‘సీక్రెట్ సోల్జర్’. నిహాల్ కోదాటి, సూర్య శ్రీనివాస్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ సినిమాకు అక్కి విశ్వనాథ్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. మూన్ లైట్ డ్రీమ్స్ పతాకంపై అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి సంబంధించి ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ ఇండస్ట్రీలో మంచి బజ్‌ను క్రియేట్ చేసింది. యూనిక్ కాన్సెప్ట్, అదిరిపోయే యాక్షన్ సీక్వెన్సులు, హై-వోల్టేజ్ థ్రిల్స్ మరియు ఎమోషనల్ ఎలిమెంట్స్‌తో కట్ చేసిన టీజర్ సినిమాపై భారీ అంచనాలను పెంచేసింది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ తాజాగా గ్రాండ్‌గా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించింది. సెప్టెంబర్ 18న ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ సినిమాకు సంబంధించిన ట్రైలర్ లాంచ్ వేడుక అత్యంత ఉత్సాహంగా సాగింది. ఈ ప్రత్యేక వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ టాలీవుడ్ డైరెక్టర్ శైలేష్ కొలను మాట్లాడుతూ.. చిత్ర యూనిట్ పడిన కష్టాన్ని కొనియాడారు. సూర్య శ్రీనివాస్ తనకు ‘హిట్ 3’ సినిమా షూటింగ్ సమయంలో ఈ ప్రాజెక్ట్ గురించి తరచూ చెబుతుండేవారని గుర్తుచేసుకున్నారు. ట్రైలర్ చూసిన వెంటనే సినిమాటోగ్రఫీ, మేకింగ్ పరంగా టీమ్ ఎంత కష్టపడిందో స్పష్టంగా అర్థమైందని, ఇదే క్వాలిటీ మరియు ఇంటెన్సిటీ పూర్తి సినిమాలో ఉంటే తెలుగు ప్రేక్షకులు ఖచ్చితంగా ఈ సినిమాను ఆదరించి సపోర్ట్ చేస్తారని ఆయన నూతనం వ్యక్తం చేశారు. కంటెంట్ బలంగా ఉంటే చిన్న, పెద్ద సినిమాలతో సంబంధం లేకుండా ప్రేక్షకులు ఆదరిస్తారని, నిహాల్ నటనలో కనిపించిన ఇంటెన్సిటీ చాలా బాగుందని ప్రశంసించారు. డైరెక్టర్ అక్కి విశ్వనాథ్ రెడ్డికి, టీమ్‌కు ఆయన తన శుభాకాంక్షలు తెలిపారు. మరో ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ రైటర్, డైరెక్టర్ బీవీఎస్ రవి మాట్లాడుతూ.. ‘సీక్రెట్ సోల్జర్’ ట్రైలర్ చాలా ఆసక్తికరంగా ఉందని, సెన్సార్ సభ్యుల నుంచి అన్ని క్లియరెన్స్‌లు రావడానికి సుమారు 8 నెలల సమయం పట్టిందంటేనే ఈ చిత్రంలోని కంటెంట్ ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చని పేర్కొన్నారు. నిర్మాత తన దగ్గర ఉన్న ప్రతీ రూపాయిని ఈ సినిమాపై నమ్మకంతో ఖర్చు చేశారని, ఆయనలోని సినిమా మీద ఉన్న ప్యాషన్ అందరికీ స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. కాలభైరవ అందించిన సంగీతం సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందని, బలమైన సాంకేతిక నిపుణుల బృందంతో వస్తున్న ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఘన విజయం సాధించి నిర్మాతకు మంచి లాభాలను అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హీరో నిహాల్ కోదాటి మాట్లాడుతూ తనదైన శైలిలో అందరినీ ఆకట్టుకున్నారు. తమ ప్రాజెక్ట్‌ను మొదటి నుంచి సపోర్ట్ చేస్తున్న శాన్వికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బీవీఎస్ రవి, శైలేష్ కొలను లాంటి ప్రముఖులు ఈ వేడుకకు విచ్చేసి తమను అభినందించడం ఎంతో ఆనందాన్నిచ్చిందని చెప్పారు. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద విజయం సాధించిన తర్వాత రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు భారీ పార్టీ ఇస్తానని సరదాగా నవ్వుతూ చెప్పారు. ఒకవేళ సినిమా రిజల్ట్ తేడా కొడితే పంజాగుట్ట సెంటర్‌లో ఆటో ఎక్కి ఇంటికి వెళ్లి రెండు రోజులు ఏడ్చి, వెంటనే మరో కొత్త సినిమా పనుల్లో బిజీ అయిపోతానని చమత్కరించారు. ఈ సినిమాను చాలా మంది చిన్న సినిమా అనుకుంటున్నారని, కానీ కేంద్ర హోంశాఖ శాఖ నుంచి ఈ ఏడాది పరిశీలనకు వెళ్లిన చిత్రాల్లో ‘దురంధర్’, సల్మాన్ ఖాన్ సినిమాతో పాటు మూడోది తమ ‘సీక్రెట్ సోల్జర్’ కావడం విశేషమని గుర్తుచేశారు. ఈ చిత్రంలోని ఐడియా, విజువల్స్ ప్రేక్షకులను అబ్బురపరుస్తాయని ధీమా వ్యక్తం చేశారు. నటుడు కమల్ కామరాజు మాట్లాడుతూ.. దర్శకుడు తనకు ఈ కథ చెప్పినప్పుడు ఒక సరికొత్త అనుభూతి కలిగిందని, తెలుగు తెరపై ఇంత పెద్ద స్కేల్‌లో స్పై జానర్ మూవీ రావడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు. ఇలాంటి విభిన్నమైన చిత్రాలు విజయం సాధిస్తేనే మరికొ కొత్త దర్శకులకు, నిర్మాతలు ముందుకు రావడానికి ఆత్మస్థైర్యం కలుగుతుందని తెలిపారు. మరో నటుడు సూర్య శ్రీనివాస్ మాట్లాడుతూ.. ట్రైలర్ అందరికీ నచ్చడం చాలా ఆనందంగా ఉందని, సినిమా అంతకుమించి అద్భుతంగా ఉంటుందని అన్నారు. ఇందులో మంచి కమర్షియల్ హంగులతో పాటు బలమైన ఎమోషన్ ఉందని, ఈ చిత్రంలోని పృథ్వీ పాత్ర తనలోని ధైర్యానికి అసలు అర్థం ఏంటో తెలిసేలా చేసిందని చెప్పుకొచ్చారు. దర్శకుడు అక్కి విశ్వనాథ్ రెడ్డి మాట్లాడుతూ.. ఇదొక సుదీర్ఘమైన, ఎంతో సవాలుతో కూడుకున్న జర్నీ అని అన్నారు. తమను ఆశీర్వదించడానికి వచ్చిన శైలేష్ కొలను, బీవీఎస్ రవిలకు కృతజ్ఞతలు తెలిపారు. నిహాల్, సూర్య, హర్షిత తదితరులు కొత్తవారైనా ఎంతో అనుభవజ్ఞులైన నటుల్లాగా అద్భుతంగా నటించారని, టెక్నికల్ పరంగా అత్యున్నత ప్రమాణాలతో ఈ చిత్రాన్ని నిర్మించామని తెలిపారు. ఈ వేడుకలో దీక్షా పంత్, హర్షిత, శ్రీష తదితరులు పాల్గొని సినిమా అనుభవాలను పంచుకున్నారు. సురేష్ రగుతు సినిమాటోగ్రఫీ, కార్తీక్ రోడ్రిగ్జ్ సంగీతం, మార్తాండ్ కె. వెంకటేష్ ఎడిటింగ్ ఈ సినిమాకు ప్రధాన బలంగా నిలవనున్నాయి. ఈ నెల 18న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ స్పై యాక్షన్ డ్రామా ఎలాంటి సంచలనాలు సృష్టిస్తుందో వేచి చూడాలి.



# రెండో వారంలోనూ దుమ్మురేపుతున్న ‘ఇరుముడి’ .. గంటకు 20 వేలకుపైగా టికెట్లు..

ఎలాంటి విజయాన్ని అందిస్తారో ‘ఇరుముడి’ మరోసారి నిరూపిస్తోంది. మాస్ మహారాజా రవితేజ హీరోగా శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం విడుదలైన నాటి నుంచి బాక్సాఫీస్ వద్ద దూకుడు కొనసాగిస్తోంది. ముఖ్యంగా సెకండ్ వీకెండ్‌లోనూ సినిమా జోరు తగ్గకపోవడం ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. సాధారణంగా ఏ సినిమా అయినా రెండో వారంలోకి అడుగుపెట్టిన తర్వాత వసూళ్లు, ఆక్యుపెన్సీ క్రమంగా తగ్గుతుంటాయి. కానీ ‘ఇరుముడి’ విషయంలో మాత్రం దీనికి పూర్తి భిన్నమైన పరిస్థితి కనిపిస్తోంది. రెండో వారంలోకి వచ్చిన కొద్దీ సినిమాపై ప్రేక్షకుల్లో ఆసక్తి మరింత పెరుగుతున్నట్లు ఆన్‌లైన్ బుకింగ్స్ గణాంకాలు సూచిస్తున్నాయి. ముఖ్యంగా రెండో ఆదివారం ఉదయం నుంచే ప్రముఖ ఆన్‌లైన్ టికెటింగ్ ప్లాట్‌ఫామ్ బుక్‌మైషోలో ‘ఇరుముడి’కి భారీ డిమాండ్ కనిపించింది. గంటకు ఏకంగా 20 వేలకుపైగా టికెట్లు అమ్ముడవుతుండటం విశేషంగా మారింది. రెండో వారంలోనూ ఇంతటి స్థాయిలో బుకింగ్స్ కొనసాగడం సినిమాకు ఉన్న మౌత్ టాక్‌కు నిదర్శనంగా ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. సాధారణంగా వీకెండ్‌లో భారీ సినిమాలకు మంచి స్పందన కనిపించినప్పటికీ.. సెకండ్ సండే నాటికి కూడా ఈ స్థాయిలో టికెట్ సేల్స్ కొనసాగడం ‘ఇరుముడి’కి కలిసొచ్చిన అంశంగా మారింది. విడుదలైన మొదటి రోజు నుంచే ప్రేక్షకుల నుంచి పాజిటివ్ రెస్పాన్స్ అందుకున్న ‘ఇరుముడి’ బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపిస్తోంది. కేవలం నాలుగు రోజుల్లోనే రూ. 100 కోట్ల నెట్ మార్కును దాటిన ఈ చిత్రం.. తొమ్మిది రోజుల థియేట్రికల్ రన్ పూర్తయ్యే సమయానికి ప్రపంచవ్యాప్తంగా రూ. 150 కోట్ల గ్రాస్ మార్క్‌ను అందుకున్నట్లు సమాచారం. మల్టీప్లెక్స్‌లు, సింగిల్ స్క్రీన్లు అనే తేడా లేకుండా పలు ప్రాంతాల్లో హౌస్‌ఫుల్ బోర్డులు కనిపిస్తున్నాయి. పెరుగుతున్న ఆక్యుపెన్సీ, బలమైన ఆన్‌లైన్ బుకింగ్స్‌ను చూస్తుంటే సినిమా లాంగ్ రన్‌లో మరిన్ని రికార్డులు సృష్టించే అవకాశం ఉందనే అంచనాలు వ్యక్తమవుతున్నాయి. ‘ఇరుముడి’ విజయానికి కేవలం స్టార్ హీరో ఇమేజ్ మాత్రమే కారణం కాదని.. సినిమాలోని కథ, భావోద్వేగాలు, కథనం ప్రధాన బలంగా నిలిచాయని ప్రేక్షకులు చెబుతున్నారు. శివ నిర్వాణ తనదైన శైలిలో కుటుంబ అనుబంధాలు, మన సంస్కృతి, భక్తి, భావోద్వేగాలను కమర్షియల్ అంశాలతో మేళవించిన తీరు ఆకట్టుకుంటోంది. ఇప్పటి తరం ప్రేక్షకులు ఎక్కువగా యాక్షన్, టెక్నాలజీ, రొమాన్స్, భారీ విజువల్స్ ఉన్న సినిమాల వైపు ఆకర్షితులవుతారనే అభిప్రాయం ఉంది. అయితే ‘ఇరుముడి’ మాత్రం ఈ అంచనాలను తలకిందులు చేస్తోంది.

# ‘ది ప్యారడైజ్’ నుంచి మాస్ జాతర.. యూట్యూబ్‌లో నంబర్ 1గా దూసుకెళ్తున్న ‘ఏశనాగుల’ సాంగ్!

న్యాచురల్ స్టార్ నాని, టాలెంటెడ్ డైరెక్టర్ శ్రీకాంత్ ఒదేల కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న మోస్ట్ అవైటెడ్ పాన్-ఇండియా చిత్రం ‘ది ప్యారడైజ్’ పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్న సంగతి తెలిసిందే. ఇప్పుడు ఈ సినిమా నుంచి విడుదలైన ‘ఏశనాగుల’ పాట సోషల్ మీడియాలో మాస్ జాతర సృష్టిస్తోంది. విడుదలైన కొద్ది గంటల్లోనే ఈ సాంగ్ యూట్యూబ్‌లో ఇండియా వ్యాప్తంగా నంబర్ 1 ట్రెండింగ్ స్థానానికి చేరి దూసుకెళ్తోంది. ‘ది ప్యారడైజ్’ సినిమాకు రాక్‌స్టార్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నారు. ‘ఏశనాగుల’ పాటకు ఆయన అందించిన పవర్‌ఫుల్ మాస్ బీట్స్ సంగీత ప్రియులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. తెలంగాణ జానపద శైలికి మోడ్రన్ మ్యూజికల్ టచ్ జోడించి రూపొందించిన ఈ పాటకు మంచి స్పందన వస్తోంది. తెలంగాణ ఉత్పత్తులు ప్రముఖ రచయిత కాసర్ల శ్యామ్ అందించిన పల్లెటూరి నేటివిటీతో కూడిన సాహిత్యం పాటకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇక ప్రభా బంగారిగళ్ల, అద్దుల జంగిరెడ్డిలు తమ ప్రత్యేకమైన గాత్రంతో ఈ పాటకు మరింత జోష్ తీసుకొచ్చారు. జానపద ఫీల్‌తో పాటు మాస్ ఎనర్జీ కలగలిపిన ఈ సాంగ్ ప్రస్తుతం అన్ని వర్గాల శ్రోతలను ఆకట్టుకుంటోంది. యూట్యూబ్‌లో విడుదలైన వెంటనే ‘ఏశనాగుల’ పాటకు భారీ స్పందన లభించింది. శరవేగంగా వ్యూస్, లైక్స్, షేర్స్ పెరుగుతూ ఈ పాట ఇండియా వ్యాప్తంగా ట్రెండింగ్ జాబితాలో అగ్రస్థానానికి చేరింది. మ్యూజిక్ లవర్స్‌తో పాటు నాని అభిమానులు ఈ పాటను సోషల్ మీడియాలో విపరీతంగా షేర్ చేస్తున్నారు. ముఖ్యంగా పాటలోని పవర్‌ఫుల్ బీట్స్‌కు ఇన్‌స్టాగ్రామ్ రీల్స్, యూట్యూబ్ షార్ట్స్‌లో భారీ స్థాయిలో వీడియోలు రూపొందిస్తున్నారు. దీంతో విడుదలైన కొద్ది సమయంలోనే ఈ సాంగ్ సోషల్ మీడియా ట్రెండ్‌గా మారిపోయింది. ‘ఏశనాగుల’ పాటలో నాని కనిపించిన మాస్ అండ్ రస్టిక్ అవతార్ అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటోంది. న్యాచురల్ నటనతో ప్రేక్షకులను మెప్పించే నాని.. ఈసారి పూర్తి భిన్నమైన, రఫ్ అండ్ ఇంటెన్స్ లుక్‌లో కనిపించబోతున్నారనే అంచనాలను ఈ పాట మరింత పెంచేసింది. నాని స్క్రీన్ ప్రెజెన్స్, రస్టిక్ మాస్ వైబ్, అనిరుధ్ పవర్‌ఫుల్ బ్యాక్‌గ్రౌండ్ బీట్స్ కలిసి పాటకు ప్రధాన బలంగా నిలిచాయి. గతంలో ఎన్నడూ చూడని విధంగా నాని ఈ సినిమాలో కనిపించబోతున్నారనే చర్చ అభిమానుల్లో జరుగుతోంది. బ్లాక్‌బస్టర్ ‘దసరా’ తర్వాత నాని, శ్రీకాంత్ ఒదేల కాంబినేషన్‌లో వస్తున్న రెండో చిత్రం కావడంతో ‘ది ప్యారడైజ్’పై మొదటి నుంచే భారీ హైప్ ఉంది. ‘దసరా’లో నాని రస్టిక్ మాస్ అవతార్‌ను అద్భుతంగా ప్రజెంట్ చేసిన శ్రీకాంత్ ఒదేల.. ఇప్పుడు ‘ది ప్యారడైజ్’లో అంతకుమించి విభిన్నమైన ప్రపంచాన్ని ప్రేక్షకులకు చూపించబోతున్నారని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

# ఆస్కార్ నుంచి దీపికా పదుకొణెకు అరుదైన గుర్తింపు.. ‘యే జవానీ హై దీవానీ’ సినిమాపై ప్రత్యేక పోస్ట్!



బాలీవుడ్ దర్శకుడు అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో రణ్‌బీర్ కపూర్, దీపికా పదుకొణె జంటగా నటించిన కల్ట్ హిట్ చిత్రం ‘యే జవానీ హై దీవానీ’ మరోసారి వార్తల్లో నిలిచింది. ఈ చిత్రంలో దీపికా పదుకొణె పోషించిన ‘నైనా తల్వార్’ పాత్రకు ఆస్కార్ అవార్డులను అందించే ‘ది అకాడమీ’ నుంచి ప్రత్యేక గుర్తింపు లభించింది. అకాడమీ అధికారిక ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఈ సినిమాలోని ఒక ప్రత్యేకమైన దృశ్యాన్ని పంచుకుంటూ మీ కళ్ల ముందే ఉన్న అందాన్ని ఆస్వాదించమని నైనా మనకు ఇస్తున్న చిన్న గుర్తు అంటూ క్యాప్షన్ జోడించింది. ఉదయపూర్‌లో అదితి వివాహ వేడుకకు ముందు వచ్చే సూర్యాస్తమయ దృశ్యాన్ని అకాడమీ షేర్ చేసింది. ఈ సీన్‌లో ఎప్పుడూ లైఫ్‌లో పరిగెత్తే బన్నీతో (రణ్‌బీర్ కపూర్), క్షణాన్ని ఆస్వాదించాలని, ప్రతిదీ అనుభవించడం సాధ్యం కాదని, కొన్నిసార్లు ఉన్న చోటే సంతోషంగా గడపడం ముఖ్యమని నైనా వివరిస్తుంది. చూసిన అభిమానులు సోషల్ మీడియాలో తమ ఆనందాన్ని పంచుకుంటున్నారు. ఒకరు “ఎన్ని సినిమాలు చూసినా, ‘యే జవానీ హై దీవానీ’ మాత్రం ఎప్పటికీ ప్రత్యేకమే. ఏడాదికిసారైనా ఈ సినిమా చూస్తాను, ఇది ఇంటికి వెళ్లిన అనుభూతిని ఇస్తుంది,” అని పేర్కొన్నారు. 2013లో విడుదలైన ఈ చిత్రానికి రణ్‌బీర్, దీపికాలతో పాటు ఆదిత్య రాయ్ కపూర్, కల్కి కోచ్లిన్ నటన, ప్రీతమ్ సంగీతం అప్పట్లో సంచలనం సృష్టించాయి. ఇప్పటికీ ఈ సినిమాకు కోట్లాది మంది అభిమానులున్నారు